





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 318 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 23 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :318 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 23 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాల సేకరణ



- వ్యవసాయం, అనుబంధ రంగాలపై సమీక్ష
- నాలుగు గంటల పాటు లోతైన చర్చ
- శాటిలైట్ సర్వే ఫలితాలు బాగున్నాయన్న చంద్రబాబు
- ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచన
- 'కోకో ముంజ్'పై ప్రశంసలు

రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర చర్యలు చేపట్టారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన శాటిలైట్ సర్వే ద్వారా పంటల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వే ఫలితాలు సమగ్ర సమాచారాన్ని అందించాయని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయి డేటాతో సరిపోల్చాలని సూచించారు. ఒకే ప్రాంతంలో ఒకే తరహా పంటల సాగుకు రైతులకు మార్గదర్శనం అందించాలని, రైతు సేవా కేంద్రాల ద్వారా నిరంతర సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ల్యాండ్ రీసర్వే తర్వాత రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనతో పాటు వ్యవసాయ రికార్డుల నవీకరణ కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. సమీక్షలో నాలుగు గంటలకు పైగా లోతైన చర్చ జరిగింది. రైతులకు మేలు చేసే సూచనలతో పాటు, జలవనరుల శాఖ అధికారులతో నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు. అన్ని కాలువల ద్వారా నీటిని చిట్టచివరి ఆయకట్టు వరకు విడుదల చేయాలని, నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలతో త్వరలో వర్చువల్ సమావేశాలు నిర్వహించి నేరుగా సంప్రదింపులు జరిపేందుకు సీఎం సిద్ధమయ్యారు. ఏఐ చాట్ బోట్‌తో రైతులకు సహకారం: పంటల ప్రణాళిక, విలువ జోడింపు, సాంకేతిక సహకారం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బోట్‌ను వినియోగించాలని సీఎం సూచించారు. 47.41 లక్షల మంది రైతుల ఈకేవైసీ

వివరాలు 2లో..

---

ఇది వేల కోట్ల కుంభకోణం...

## ఏ స్థాయి వరకు వెళుతుందో నాకు తెలియదు

- లిక్కర్ స్కాం కల్పిత కథ కాదని స్పష్టీకరణ
- సాక్ష్యాధారాలున్నాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో జరిగిన లిక్కర్ స్కాం సాధారణమైనది కాదని, వేల కోట్ల కుంభకోణం జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ వ్యవహారం ఏ స్థాయి వరకు వెళుతుందో తనకు తెలియదని అన్నారు. ఈ కేసులో జగన్ అరెస్ట్ పై కేంద్రం అనుమతి కావాలా? అనే విషయంపై తాను ఇప్పుడే ఏమీ చెప్పలేనని తెలిపారు. ఓ తెలుగు న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం అనేది కల్పిత కథ కాదని, మద్య నిషేధం చేస్తామని చెప్పి వేల కోట్ల వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇష్టం వచ్చిన కంపెనీలకు అనుమతులు ఇచ్చారని, పైగా కల్తీ మద్యం అమ్మారని మండిపడ్డారు. ఎంతోమంది చనిపోయారు, ఎంతోమంది నరాల జబ్బులతో బాధపడుతున్నారు... ఇవన్నీ కూడా లిక్కర్ స్కాంకు సాక్ష్యాధారాలే అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వైసీపీ నేతలు రప్పా రప్పా నరికేస్తాం,

వివరాలు 2లో..

---

## ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం



పెన్ పవర్ డెస్క్:ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను

వివరాలు 2లో..

---

## ధన్‌ఖడ్‌కు ఏం కాలే.. ఆయన హెల్తీగా ఉన్నరు

రాజీనామాపై దీదీ సంచలన వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్: భారత మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా వ్యవహారం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అనారోగ్య కారణా లు చూపుతూ ఆల్ ఆఫ్‌సడెన్‌గా ఆయన పదవికి రాజీనామా చేయడం.. 24 గంటలు కూడా గడవకముందే ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలపడం అనేక సందేహాలకు తావిస్తోంది. ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాకు అనారోగ్యం కారణం కాదని.. అసలు రీజన్ వేరే ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

వివరాలు 2లో..

---

## బెట్టింగ్ యాప్ కేసు.. ఈడీని సమయం కోరిన రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి

- నలుగురికి నోటీసులు జారీ చేసిన ఈడీ
- షూటింగ్ బిజీ కారణంగా సమయం కోరిన రానా దగ్గుబాటి
- తనకు కేటాయించిన తేదీన హాజరు కాలేనని సమాచారం ఇచ్చిన మంచు లక్ష్మి



పెన్ పవర్ డెస్క్:బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణకు హాజరయ్యేందుకు సినీ నటులు రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి ఈడీని గడువు కోరారు. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరు కావాలని వీరితో పాటు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి విచారణకు హాజరు కావాల్సి ఉండగా, షూటింగ్ నిమిత్తం సమయం కావాలని ఆయన కోరారు.

వివరాలు 2లో..

---

## మాకు ఏది అవసరమో అదే చేస్తాం ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన




- రష్యా నుంచి క్రూడ్ దిగుమతి చేసుకుంటున్న భారత్
- ఇటీవలే అమెరికా హెచ్చరిక
- ఇప్పుడు అదే బాటలో యూరోపియన్ యూనియన్
- జాతీయ ప్రయోజనాలే ముఖ్యమన్న భారత్

పెన్ పవర్ డెస్క్:యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆంక్షలు మరియు పాశ్చాత్య దేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతులపై భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. భారతదేశం తన ఇంధన భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నొక్కిచెప్పారు. ప్రజలకు ఇంధన

వివరాలు 2లో..

---

## ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం...



- తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ బోర్డు సమావేశం
- మీడియాకు వివరాలు తెలిపిన టీటీడీ చైర్మన్, ఈవో
- భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం
- ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు
- 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ

వివరాలు 2లో..

---

## గోల్డెన్ డోమ్ ప్రాజెక్ట్.. స్పేస్‌ఎక్స్‌కు ప్రత్యామ్నాయాల వేటలో ట్రంప్



పెన్ పవర్ డెస్క్:గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్మించడానికి భాగస్వాముల కోసం ట్రంప్ పరిపాలన అన్వేషణను విస్తరిస్తోంది. Amazon.com ప్రాజెక్ట్ కైపర్, పెద్ద పెద్ద డిఫెన్స్ కాంట్రాక్టర్లను ఆశ్రయిస్తోంది. ఎలోన్ మస్క్‌తో విభేదాల క్రమంలో

వివరాలు 2లో..

---

## విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

- పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా తనిఖీలు
- బియ్యం బస్తాల ప్యాకింగ్ ల పరిశీలన
- తన ఫోన్ తో స్కాన్ చేసి వివరాలు తెలుసుకున్న నాదెండ్ల



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారా లు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు విజయవాడలోని గొల్లపూడి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని సివిల్ సప్లై గోడౌన్‌ను, అలాగే గన్నవరం సివిల్ సప్లై గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వివరాలు 2లో..

---

## హెచ్‌సీఏ విషయంలో దుష్ప్రచారం చేయవద్దు

- ఓటింగ్ విషయంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ప్రచారం
- ఖండించిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు
- కేసు సంబంధిత అప్‌డేట్‌లను సీఐడీ అధికారికంగా విడుదల చేస్తుందని వెల్లడి





పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కేసు విషయంలో దుష్ప్రచారం చేయవద్దని తెలంగాణ సీఐడీ అడిషనల్ డీజీపీ చారుసిన్హా మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఓటింగ్ విషయంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై అసత్య ప్రచారం చేయవద్దని ఆమె కోరారు. కేసు సంబంధిత

వివరాలు 2లో..

---

## ఏపీలో మారనున్న జిల్లాల పేర్లు : కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో జిల్లాల పేర్లు మారనున్నాయి. చాలా రోజులుగా జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులను మార్చాలని డిమాండ్ వస్తుండటంతో.. జిల్లాల పేర్లు, సరిహద్దుల్లో మార్పు చేర్పులపై సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ మంగళవారం (జులై 22) ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం జిల్లాలు, మండలాలు,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఏదో జరుగుతున్నట్లుందే

వైసీపీ అధినేత జగన్ విషయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొంత సానుకూలతతోనే ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. వైఎస్ గన్ ఢిల్లీకి వెళ్లకపోయినా ఆయన ఇక్కడి నుంచి పార్టీ అగ్రనేతలతో టచ్ లో ఉన్నారన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ కూడా సాఫ్ట్ కార్నర్ గానే వ్యవహరిస్తున్నారని, అదే సమయంలో బీజేపీ పై జగన్ పార్టీ పెద్దగా విమర్శలు చేయకపోవడాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. గతంలో తాము వ్యతిరేకించినప్పుడు ఏపీలో పర్యటించినప్పుడల్లా చంద్రబాబుపైనా, తెలుగుదేశం పాలనపైన విమర్శలు చేసే ప్రధాని నరేంద్ర మోదీ సయితం ఈసారి జగన్ విషయాన్ని ప్రస్తావించకపోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో మిత్రపక్షంగా ఉన్న తమను కాదని, జగన్ ను కూడా చంకన పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానం వారిలో బలపడుతుంది.

**మోదీ ప్రసంగాల్లోనూ...**

ఇటీవల వరసగా రెండు సార్లు ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటనకు వచ్చారు. అమరావతి రాజధాని రీలాంచింగ్ పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చినప్పుడు జగన్ ప్రస్తావన లేకుండా తన ప్రసంగంలో జాగ్రత్త పడ్డారనిపిస్తుంది. అదే సమయంలో చంద్రబాబు నాయుడును, పవన్ కల్యాణ్, లోకేశ్ లను పొడిగినప్పటికీ జగన్ ను విమర్శించకపోవడాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అలాగే విశాఖకు కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత రెండుసార్లు ప్రధాని మోదీ వచ్చినప్పటికీ బహిరంగ సభలో జగన్ ప్రస్తావన తేవకపోవడాన్ని తప్పుపడుతున్నారు. గత ప్రభుత్వం వైఫల్యం కారణంగానే అని పాసింగ్ రిమార్క్ చేశారు తప్పించి జగన్ అవినీతిపై పెద్దగా మాట్లాడలేదని తెలుగుతమ్ముళ్లు కొంత అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది.

**ఏదో జరుగుతుందని...**

ఇక జగన్ కేసుల్లో కూడా ఎలాంటి పురోగతి లేకపోవడాన్ని కూడా వారు ఏదో జరుగుతుందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. జగన్ పై 2014లో నమోదయిన అనేక కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరగడం లేదు. న్యాయస్థానాల్లో అనేక కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. వాటిపై అతీ గతీ లేదని అంటున్నారు. ఇక వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ ఎలాంటి పురోగతి లేదు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు ఆరేళ్లు గడుస్తున్నా సీబీఐ కేసును సరిగా దర్యాప్తు చేయకపోయినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి తెలుగుదేశం పార్టీ నేతల్లో ఉంది. ఈ కేసుల్లో అనుమానితులైన వారు బెయిల్ పై ఉండటాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు.

**చిన్న విషయానికి కూడా...**

ఇక చిన్న విషయమూ బయటకు వచ్చినా వెంటనే స్పందించే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు మద్యం కుంభకోణం కేసులో ముందడుగు వేయడం లేదన్న ఉక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తాజాగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా మద్యం కుంభకోణం కేసును ఈడీ సీరియస్ గా తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. చిన్నా చితకా కేసుల్లో హడావిడి చేసే ఈడీ అధికారులు దాదాపు 3,200 కోట్ల రూపాయల కుంభకోణంపై ఎందుకు స్పందిచండం లేదని ప్రశ్నించారు. కేవలం నిందితులను విచారించి వదిలేశారన్న విమర్శలు టీడీపీ నుంచి బహిరంగంగా వినిపిస్తున్నాయి. దీంతో ఢిల్లీ స్థాయి కమలం నేతలపై అనుమాన బీజం సైకిల్ పార్టీ నేతల్లో బయలుదేరిందనుకోవాలి. ఆ అనుమానం పెరిగి పెద్దది కాకముందే బీజేపీ తగిన చర్యలకు ఉపక్రమించాలని నేతలు కోరుతున్నారు. ద

# ధన్‌ఖడ్‌కు ఏం కాలే.. ఆయన హెల్తీగా ఉన్నరు

- మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో తన విరోధి జగదీప్ ధన్?ఖడ్ రాజీనామాపై టీఎంసీ చీఫ్, వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యకరమైన వ్యక్తి అని.. ఆయన పూర్తిగా క్షేమంగా ఉన్నారని ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. ఆయన రాజీనామాకు అనారోగ్యం కారణం కాకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు దీదీ.

"జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా గురించి నేను ఎటువంటి వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. ఏమి జరుగుతుందో చూద్దాం. కానీ జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యకరమైన వ్యక్తి. ఆయన ఆరోగ్యం పూర్తిగా బాగుందని నేను భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. పరోక్షంగా జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు అనారోగ్యం కాదన్నారు దీదీ.

కాగా, 2019 నుంచి 2022 వరకు జగదీప్ ధన్‌ఖడ్ పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పని చేసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో జగదీప్ ధన్?ఖడ్ వర్సెస్ మమతా బెనర్జీ అన్నట్లు పరిస్థితులు ఉండేవి. అసెంబ్లీ, రాజ్ భవన్ మధ్య గడ్డి వేస్తే భగ్గుమనేలా ఉండేది సిట్యుయేషన్. గవర్నర్ ధన్ ఖడ్, సీఎం మమతా బెనర్జీ బహిరంగంగానే మాటల తుటాలు పేల్చుకునేవారు. కాగా, భారత ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 2025, జూలై 21న రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రిజైన్ లెటర్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఈ క్రమంలో 2025, జూలై 22న జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 24 గంటల వ్యవధిలోనే రాజీనామా, రాజీనామాకు ఆమోదం తెలపడం అన్ని చకచకా అయిపోయాయి.

# ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం...

తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. టీటీడీ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు.

తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకే సముదాయంలో ఉండేలా అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ నిర్మాణం

తిరుమలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం ఈ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను అంచనా వేసేందుకు కమిటీ ఏర్పాటు

అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల ద్వారా తిరుమల కొండపైకి వచ్చే వారి కోసం మెరుగైన వసతులు

టీటీడీలో 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ. ఫైలు ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని నిర్ణయం

ఒంటిమిట్ట రామాలయంలో అన్నప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు కేటాయింపు

కొత్తగా 700 వేదపారాయణదారులు ఉద్యోగాల కల్పన

ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాల నిర్మాణం

కోసం శ్రీవాణి ట్రస్ట్ నిధుల విడుదల

320 ఆలయాలకు ఉచితంగా మైక్ సెట్ల అందజేత

దేవాదాయ శాఖ సిఫారసుతో 600 మందికి నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి

తిరుమలలో భక్తులు వేచి ఉండేందుకు తగిన నిర్మాణాల కోసం కన్సల్టెన్సీ నియామకం

శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధికి కన్సల్టెన్సీ నియామకం

# శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాల సేకరణ

- మొదటి పేజీ తరువాయి

'అన్నదాత సుఖీభవ' పథకం కింద పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇ-పంట ద్వారా అర్హులను గుర్తించి, ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై దృష్టి: ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూసారం తగ్గుతోందని, రైతులకు సరైన మార్గదర్శనం ద్వారా వీటిని నియంత్రించాలని సీఎం సూచించారు. ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇవ్వడం ద్వారా జపాన్, తైవాన్ వంటి దేశాలకు ఎగుమతులు సాధ్యమవుతాయని తెలిపారు. టాటాతో ఒప్పందం ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్, డ్రోన్ల వినియోగం ద్వారా పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. మొబైల్ రైతు బజార్లు, సూక్ష్మ సేద్యం: నగరాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద మొబైల్ రైతు బజార్ల ఏర్పాటుతో ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, 30 రోజుల్లో కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఉద్యాన పంటల సాగును విస్తరించాలని, రాయలసీమలో కాలువలతో పాటు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని సూచించారు.

మత్స్య, పశుసంపద రంగాలకు ప్రాధాన్యత: మత్స్యకారులకు సముద్ర మత్స్య సంపద వివరాలను యాప్ ద్వారా అందించాలని, సీవీడ్ సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్పత్తుల నాణ్యతపై రాజీ లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించే రైతులకు సబ్సిడీలు అందించాలని ఆదేశించారు. పశు సంపద రంగంలో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు.

'కోకో ముంజ్'పై

ముఖ్యమంత్రి ప్రశంసలు: కొబ్బరితో తయారు చేస్తున్న 'కోకో ముంజ్' సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం-అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మాకు ఏది అవసరమో అదే చేస్తాం ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన

- మొదటి పేజీ తరువాయి

భద్రత కల్పించాలనే భారతదేశ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు, ముఖ్యంగా యూరోపియన్ భద్రతా సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లో ద్వంద్వ ప్రమాణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. మాకు ఏది అవసరమో అది చేస్తాం అని మిస్రీ స్పష్టం చేశారు.

రష్యా నుంచి ముడిచమురును శుద్ధి చేసి, దాన్నుంచి వచ్చిన ఇంధనాలను, జెట్ ఫ్యూయల్ ను యూరప్‌కు ఎగుమతి చేసే భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై యూరోపియన్ యూనియన్ విధించిన కొత్త ఆంక్షలు ప్రభావం చూపుతాయని అంచనా. ఇప్పటికే, భారతదేశం నుంచి యూరప్ దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఇటీవల అమెరికా కూడా రష్యా చమురును దిగుమతి చేసుకుంటే తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతదేశం, చైనా, బ్రెజిల్ వంటి దేశాలను హెచ్చరించింది. ఈ పరిణామాలు భారతదేశం తన ఇంధన అవసరాలను తీర్చడానికి రష్యా చమురుపై ఆధారపడటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత అని తన వైఖరిని పునరుద్ఘాటించింది.

# విజయవాడ, గన్నవరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్

- మొదటి పేజీ తరువాయి

పౌర సరఫరాల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే లక్ష్యంగా ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 41,091 పాఠశాలలు మరియు 3,800 సంక్షేమ హాస్టళ్లకు మధ్యాహ్న భోజన పథకం కింద 25 కిలోల బస్తాల్లో బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఈ పథకాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రతి బియ్యం బస్తాపై క్యూఆర్ కోడ్ ముద్రించడం జరుగుతోందని, దీనికి చిన్నారులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు.

విజయవాడ ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి ఇబ్రహీంపట్నం, విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ పరిధిలోని 378 చౌక ధరల దుకాణాలకు బియ్యం సరఫరా అవుతోంది. గన్నవరం రైస్ గోడౌన్ నుంచి గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల్లోని 103 చౌక ధరల దుకాణాలకు సరఫరా జరుగుతోంది. ఈ నేపథ్యంలో, మంత్రి గోడౌన్‌లోని మధ్యాహ్న భోజనానికి అందించే బియ్యం బస్తాల ప్యాకింగ్‌లను నిశితంగా పరిశీలించారు. బియ్యం బస్తాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తన ఫోన్ ద్వారా స్వయంగా స్కాన్ చేసి, వివరాలు సరిగ్గా వస్తున్నాయో లేదో తనిఖీ చేశారు. బఫర్ గోడౌన్ నుంచి వచ్చిన స్టాక్‌ను దిగుమతి చేసుకున్న తర్వాత, మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ నుంచి డీలర్లకు ఎగుమతి చేసేటప్పుడు ప్యాకింగ్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హమాలీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం బస్తా ప్యాకింగ్, బియ్యం నాణ్యత, గోడౌన్ పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, ఇందులో ఏమైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని అధికారులను మంత్రి హెచ్చరించారు. తూకం, ఆయిల్ ప్యాకెట్లను కూడా ఆయన స్వయంగా తనిఖీ చేశారు. గత మూడు నెలల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించగా, కొంత మంది డీలర్ల వద్ద క్లోజింగ్, ఓపెనింగ్ స్టాక్‌లో గణనీయమైన వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో, విజయవాడ రైస్ గోడౌన్ నుంచి బియ్యం తీసుకుంటున్న నాలుగు డీలర్ల స్టాక్ వెరిఫికేషన్‌లో వ్యత్యాసం ఉన్నట్లు కనుగొన్నారు.

ఈ అక్రమాల నేపథ్యంలో, మంత్రి ఏలూరు రోడ్డులోని పోతినేని వారి వీధిలో ఉన్న ఒక చౌక ధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం వద్ద డీలర్ లేకపోవడం, ఉండవలసిన స్టాక్ లేకపోవడం, దుకాణం బయట విధిగా ఏర్పాటు చేయవలసిన పోస్టర్ లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చౌక ధరల దుకాణం వద్ద విధిగా స్టాక్, అధికారుల వివరాలు, అభిప్రాయం మరియు ఫిర్యాదులు చేయడానికి క్యూఆర్ కోడ్ స్కానర్‌తో కూడిన పోస్టర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా ఒకటో తారీఖు నుంచి 15వ తారీఖు వరకు ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సంస్కరణలలో భాగంగా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రతి నెలా 5 రోజులు ముందుగా (25వ తేదీ నుంచి 30వ తేదీ లోపు) వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం కఠినమైన తనిఖీలతో నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పౌర సరఫరాల వ్యవస్థలో పూర్తి పారదర్శకత మరియు జవాబుదారీతనం తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీలో మారనున్న జిల్లాల పేర్లు : కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- మొదటి పేజీ తరువాయి

గ్రామాల సరిహద్దులు మార్పులు, చేర్పులపై అధ్యయనం చేయనుంది. కొన్ని చోట్ల జిల్లా కేంద్రాలను మార్చాలని, మరికొన్ని చోట్ల తమను పాత జిల్లాల్లోనే కొనసాగించాలని డిమాండ్లు కొనసాగుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల్లోని స్థానికులు విజ్ఞప్తులు చేశారు. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలను కృష్ణా జిల్లాలోనే ఉంచాలనే డిమాండ్లున్నాయి. ప్రస్తుతం నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలు ఏలూరు జిల్లా పరిధిలో ఉన్నాయి. ఇక అన్నమయ్య జిల్లాకు రాయచోటి కాకుండా.. రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ వస్తోంది. అయితే స్థానికులు మాత్రం రాయచోటినే కొనసాగించాలని కోరుతున్నారు. ఆయా జిల్లాలకు కొందరి ప్రముఖ నేతల పేర్లు పెట్టాలని మరికొన్ని డిమాండ్లు వస్తున్నాయి. దీంతో వీటికి ఒక పరిష్కారం తీసుకురావాలనే ఉద్దేశంతో సబ్ కమిటీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం.

# బెట్టింగ్ యాప్ కేసు.. ఈడీని సమయం కోరిన రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి

- మొదటి పేజీ తరువాయి

షూటింగ్ బిజీ కారణంగా తన షెడ్యూల్‌ను మార్చాలని విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి ఆగస్టు 13న ఈడీ అధికారుల ముందు హాజరు కావాల్సి ఉంది. అయితే, తాను కూడా ఆ రోజు హాజరు కాలేనని మంచు లక్ష్మి ఈడీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ వ్యవహారంలో ప్రకాశ్ రాజ్ జులై 30న, విజయ్ దేవరకొండ ఆగస్టు 6న ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.

# ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

సజావుగా నిర్వహించారు. తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు.

# హెచ్‌సీఏ విషయంలో దుష్ప్రచారం చేయవద్దు

- మొదటి పేజీ తరువాయి

సమాచారాన్ని సీఐడీ అధికారికంగా విడుదల చేస్తుందని ఆమె వెల్లడించారు. అసత్య ప్రచారాలు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఏ కేసులో అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, సీఈవో సునీల్, అధికారి రాజేందర్ యాదవ్, ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు ఉన్నాయి. వీరంతా 23 ఇన్ స్టిట్యూషనల్ ఓట్లను అక్రమంగా వేయించినట్లు సీఐడీ గుర్తించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఓటింగులో పాల్గొన్నారన్న ఆరోపణలను చారుసిన్హా ఖండించారు.

# గోల్డెన్ డోమ్ ప్రాజెక్ట్.. స్పేస్ఎక్స్‌కు ప్రత్యామ్నాయాల వేటలో ట్రంప్

- మొదటి పేజీ తరువాయి

గోల్డెన్ డోమ్ ప్రాజెక్టులో SpaceX ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ మార్పు యూఎస్ సైనిక కమ్యూనికేషన్లకు కేంద్రంగా ఉన్న స్టార్‌లింక్ ,స్టార్‌షీల్డ్ ఉపగ్రహ నెట్‌వర్క్‌లు, మస్క్ స్పేస్ఎక్స్‌పై ఆధారపడటం నుంచి వ్యూహాత్మక మలుపును సూచిస్తుంది. జూన్ 5 తర్వాత ట్రంప్, మస్క్ మధ్య బహిరంగ విభేదాలతో వారి మధ్య సంబంధాలు క్షీణించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనిపించినప్పటికీ ఈ వివాదం జరగడానికి ముందే పెంటగాన్ ,వైట్ హౌస్ అధికారులు స్పేస్ఎక్స్‌కు ప్రత్యామ్నాయాలను అన్వేషించడం ప్రారంభించారని తెలుస్తోంది. 175 బిలియన్ల డాలర్ల అంతరిక్ష ఆధారిత రక్షణ కవచంలో ప్రధాన భాగాలను ఒకే పార్ట్‌నర్ కు ఇచ్చి వారి అతిగా ఆధారపడటం మంచిది కాదని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. స్పేస్ ఎక్స్ దాదాపు 9వేల కంటే ఎక్కువ సొంత స్టార్ లింక్ శాటిలైట్లనను ప్రయోగించిన ట్రాక్ రికార్డు ఉంది. ఇది గోల్డెన్ డోమ్ ప్రధాని భాగాలకు, ముఖ్యంగా కాంట్రాక్టులను ప్రయోగించడానికి అంతర్గత ట్రాక్ ను కలిగి ఉంది. అయితే స్పేస్ ఎక్స్ ను కాదని 3వేల తక్కువ-భూమి కక్ష్య ఉపగ్రహాల ప్రణాళికలో 78 మాత్రమే ప్రయోగించిన ప్రాజెక్ట్ కైపర్ ను ట్రంప్ సంప్రదించడం ఇది వాణిజ్య జాతీయ రక్షణ మౌలిక సదుపాయాలను అనుసంధానించేందుకు ఇప్పుడున్న స్పేస్ ఎక్స్ ను పక్కన పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.

**గోల్డెన్ డోమ్ అంటే..**

గోల్డెన్ డోమ్ ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ ను పోలి ఉంటుంది. కాకపోతే ఐరన్ డోమ్ కంటే చాలా పెద్దది, సంక్లిష్టమైన రక్షణ వ్యవస్థం. దీనికి అనేక కక్ష్యా ఉపగ్రహాల నెట్ వర్క్ అవసరం. ఇది ఎక్కువ భూభాగాన్ని కవర్ చేస్తుంది. బాలిస్టిక్, హైపర్‌సోనిక్ ,క్రూయిజ్ క్షిపణులు వంటిమిస్సైళ్లను ప్రయోగానికి ముందే గుర్తించి ధ్వంసం చేయడం గోల్డెన్ డోమ్ లక్ష్యం.

ట్రంప్ రెండో సారి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గోల్డెన్ డోమ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. స్పేస్ ఫోర్స్ జనరల్ మైఖేల్ గెట్లీన్‌ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించనున్నారు.

**కొత్త పార్ట్‌నర్లకోసం వేట.,.**

స్పేస్ఎక్స్ దాని పరిమాణం, 9వేలకంటే ఎక్కువ స్టార్‌లింక్ ఉపగ్రహాలను ప్రయోగించిన ట్రాక్ రికార్డ్ ఉంది. గోల్డెన్ డోమ్‌లోని ప్రధాన భాగాలకు ముఖ్యంగా ప్రయోగ ఒప్పందాలకు సహాయం చేసేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. అయితే ఈ కార్యక్రమంలో దాని వాటా తగ్గే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ పరిపాలన గోల్డెన్ డోమ్ ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ముందుకెళ్తోంది. మస్క్ తో విభేదాలు, కొత్త రక్షణ సంస్థల ప్రవేశంతో భవిష్యత్తులో అంతరిక్ష ఆధారిత రక్షణ రంగంలో భారీ మార్పులు రానున్నాయి. ఏ కంపెనీలు ఈ కీలకమైన ప్రాజెక్ట్‌లో భాగస్వాములు అవుతాయో, ఈ క్షిపణి కవచం అమెరికా భద్రతకు ఎంత మేరకు దోహదపడుతుందో వేచి చూడాలి.



# తిరుమలలో ఘనంగా పల్లవోత్సవం

**తిరుమల పెన్ పవర్ జూలై 22 :** తిరుమలలో సోమవారం పల్లవోత్సవం ఘనంగా జరిగింది. మైసూరు మహారాజు జయంతిని పురస్కరించుకుని టీటీడీ పల్లవోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా కర్ణాటక సత్రానికి వేంచేపు చేసి మైసూర్ సంస్థానం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామి, అమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నరేష్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# కృషి విజ్ఞాన కేంద్రం దిశగా ముందడుగు

## - మంత్రి సత్యకుమార్ యాదవ్



**అమరావతి, పెన్ పవర్ జూలై 22 :** ధర్మవరం నియోజకవర్గంలో ప్రతిపాదిత కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనపై రూపొందించిన సాధ్యాసాధ్యాల నివేదికను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులు సచివాలయంలో అందజేశారు. ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులపై విశ్లేషణాత్మకంగా క్షేత్ర పరిశీలన చేసి, సాంకేతికంగా సజావుగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపే నివేదికను తయారు చేసి, ప్రతినిధి బృందం స్వయంగా గౌరవ మంత్రిని కలిసి సమర్పించింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె.గోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, విస్తరణ డైరెక్టర్ డాక్టర్ గోవింద రాజులు తదితర అధికారులు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన శాస్త్రవేత్తలు కూడా హాజరై, ధర్మవరంలోని వ్యవసాయ పటిమ, ఉద్యానవనాభివృద్ధికి సంబంధించిన తగిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రైతులకు విజ్ఞానం, శాస్త్రీయ పద్ధతులు, సాధనాలు అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ధర్మవరం అభివృద్ధి పట్ల పూర్తిగా అంకిత భావంతో ఉన్న డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. వారు చూపిన సమయబద్ధత, నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. ధర్మవరం రైతులకు శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ సమాచార ప్రసారం, నూతన పద్ధతుల ఆవిష్కరణలలో కె.వి.కె.కేంద్రం కీలక భూమిక పోషించనుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదిత కేంద్రం ధర్మవరం ప్రాంతీయ వ్యవసాయ అభివృద్ధికి శక్తివంతమైన అడ్డుగడిగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళలు, ఆడపిల్లల భద్రత కొరకు

# రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది



- రాష్ట్ర ప్రభుత్వం మహిళా భద్రతకు అనేక చట్టాలు రూపొందించడం జరిగింది
- ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ

కర్నూలు, పెన్ పవర్ జూలై 22:- మహిళల భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ తెలిపారు.. మంగళవారం దూపాడు లో ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల సంక్షేమం, భద్రత & హక్కులపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ మహిళల హక్కులు కాపాడటానికి, మహిళల రక్షణ, సంక్షేమానికి, మహిళలపై వివిధ రకాల హింస మరియు దారుణాలను నివారించడానికి మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.... మహిళా కమిషన్ బాధ్యతలో భాగంగా మహిళా భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకే ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.. మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని, వాటి పట్ల మహిళలకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ తెలిపారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలు ఎదుర్కొంటున్నారని అటువంటి వాటిలో కొన్ని నిజ జీవితంలో కొందరికి జరిగిన సంఘటనలు ఇక్కడ ఎందుకు చెప్పడం జరిగిందంటే అటువంటి బారిన మీరు ఎవ్వరు పడకూడదనే ఉద్దేశ్యంతో అవగాహన కల్పించడం కోసం అన్నారు... యువతులు మోసపూరిత మాటలకి, సోషల్ మీడియాకు ప్రభావితులు కాకుండా బాగా చదువుకొని జీవితంలో స్థిర పడాలన్నారు... ఎవరైనా వెంటబడి సతాయి స్తున్నట్లయితే భయపడకుండా హెల్ప్ లైన్ నంబర్ లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు... మీకు ఏమైనా



సమస్య వస్తే ఏ హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి, వన్ స్టాప్ సెంటర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది, సైబర్ క్రైమ్, పోష్ యాక్ట్, అనే అంశాల పై మీకు అవగాహన కల్పించేందుకు ఈరోజు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ హెల్ప్ లైన్ నంబర్ ల గురించి ఇక్కడ అవగాహన సదస్సు కి హాజరు కాని విద్యార్థులకు కూడా తెలియచేయాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ యుగంలో ఏదైనా సమాచారం ఎంత సులువుగా వస్తుందో అదే విధంగా క్రైమ్ కూడా అంతే త్వరగా జరుగుతుందన్నారు.. సైబర్ క్రైమ్ సమస్యలు ఈ మధ్య కాలంలో ఎక్కువగా అవుతున్నాయని, అటువంటి సైబర్ క్రైమ్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానంను ఏ విధంగా వినియోగించుకోవాలనేది మన చేతులలో ఉంటుందన్నారు.... ఎవరికి కూడా ఆన్లైన్ యాప్ లలో ఫోటో లను, వీడియో లను షేర్ చేయడం లాంటివి చేయకుండా ఉండాలన్నారు.. వుమెన్ గ్రీవెన్స్ సెల్ తో పాటు ప్రతి ఉన్నత విద్యా సంస్థ లో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలన్నారు..... ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేస్తారు వాటి ఉపయోగాలు ఏంటిది అనే విషయాన్ని విద్యార్థులలో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి అకాడమీక్ సంవత్సరంలో ఇంట్రడక్షన్ కార్యక్రమంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, ఐసిడిఎస్ పిడి నిర్మల, లోకల్ కంప్లైంట్ కమిటీ ఛైర్పర్సన్ మాధవి శ్యామల, కార్పొరేటర్ పద్మలత, ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ మాలతి, మహిళ పోలీస్ స్టేషన్ సీఐ విజయ లక్ష్మి, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.సునీత, శాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ నాగరాజు లు మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిసిపిఓ శారద, ఐసిడిఎస్ సిబ్బంది, అశోక ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు ఎరువులు సకాలంలో అందాలి

## - జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి




**వైయస్సార్ కడప, పెన్ పవర్ జూలై 22 :** రైతులకు ఎరువులు సకాలంలో ఆర్ ఎస్ కె ల ద్వారా అందేలా పక్కా ప్రణాళిక తో క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రైతుల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎరువుల నిల్వలు,విక్రయాలు, మార్కెటింగ్, పంటలు తదితర అంశాలపై వ్యవసాయ, మార్కెటింగ్ మార్క్ఫెడ్, డిఎస్ఓ శాఖా అధికారులు, ప్రవేట్ ఎరువుల కంపెనీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు అవసరమైన మేర స్టోరేజీ అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిమాండ్ ఆధారంగా ఎరువులు ఆర్ ఎస్ కే ల ద్వారా అందజేస్తామని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు ఆర్ ఎస్కేలలో 2900 టన్నుల ఎరువులు అందుబాటు లో ఉన్నాయని రైతులు వినియోగించు కోవాలన్నారు.ప్రవేట్ ఎరువుల డీలర్స్ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ఈ-పాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. బల్క్‌స్టాక్ పెట్టుకుని కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు. డీలర్స్ రైతుల డిమాండ్ ను ఆసరాగా చేసుకుని అనవసరమైన వేరే ఉత్పత్తులను, పోషకాలను లింక్ చేసి అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే అక్రమ ఎరువుల నిలువలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎంత ఎరువులు అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేరకు విక్రయించారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉందనే వివరాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మార్కెట్ యార్డులలో ఉదయం ఏడు గంటలకే వివిధ జిల్లాల, రాష్ట్రాల పంటల మార్కెట్ ధరల పట్టికను రైతులకు డిస్ప్లే బోర్డుల ద్వారా తెలియజేయాలన్నారు. మార్కెట్ యార్డులలో దళారీలు రైతులను మోసం చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెటింగ్ శాఖలో పారదర్శకత ముఖ్యమని ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు చేపడతామన్నారు. మండల వారీగా ఆర్ఎస్కే లలో స్టాక్ వివరాలను ప్రతిరోజు మీడియా ద్వారా రైతులకు తెలియజేయాలన్నారు. అలాగే రైతులకు పంటల వారీగా వాట్సాప్ బిజినెస్ గ్రూపును ఏర్పాటు చేసుకొని నిత్యం అందులో రైతులకు అవసరమైన వివరాలు, ప్రయోజనాలను పోస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,మార్కెటింగ్ ఏ డి అజాద్ వల్లి,మార్క్ ఫెడ్ డి.ఎమ్ పరిమళజ్యోతి, హార్టికల్చర్ అధికారి రవిచంద్రబాబు, డిసిఓ వెంకటసుబ్బయ్య, ,కోరమాండల్,స్పిక్, ఐపీల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పి.ఫోర్ సర్వే కార్యక్రమం వేగవంతం



**తిరుపతి, పెన్ పవర్ జూలై 22 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని (PGRS) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల పరిధిలో, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలి అని అన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను రిఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తప్పుడు ఎండార్స్మెంటు లేకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికం నిర్మూలన దిశగా పి - 4 కార్యక్రమాన్ని తీసికొని వచ్చిందని ఇది చాలా మంచి కార్యక్రమం అని, సంబంధిత అధికారులను ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో బంగారు కుటుంబాలను, మార్గదర్శకులను ట్యాగ్ చేయడం జరిగింది అని అన్నారు. ఉన్నత స్థితిలో ఉన్న టాప్ 10 పర్సెంట్ వాళ్ళు బాటమ్ 20 పర్సెంట్ వారిని దత్తత తీసికొని వారి ఆదాయం పెరిగేలా ఆర్థిక అసమానతలు తగ్గించేలా కృషిచేయాలని తెలిపారు. పి ఫోర్ సర్వే కార్యక్రమంను వేగవంతం చేసి బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఆగస్టు 15 కల్లా జిల్లాలో ఇచ్చిన లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు




## - నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం





**కర్నూలు, పెన్ పవర్ జూలై 22 :** యాస్పిరేషనల్ బ్లాక్‌ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని,సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు ఇవ్వనున్నట్లు నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ నుండి నుండి నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం మరియు అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ జూలై 28, 2025 నుండి ఆగస్టు 02, 2025 వరకు జరగనున్న సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ గురించి వివరించారు..నిర్దేశించిన ఆరు సూచికలు సాధించిన జిల్లాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వీరికి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అవార్డులు ఇస్తున్నామని, జూలై 28 నుండి ఆగష్టు 2 లో గా అవార్డులు గవర్నర్, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సీఈవో సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీవో హిమప్రభాకర్ రాజు, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర రావు,డీపీవో భాస్కర్, డి ఈ ఓ శామ్యూల్ పాల్, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్ఓ శాంతికళ,పశు సంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసులు, ఆర్ఐఓ లాలెప్ప, డివిఈవో సురేష్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, హొలగుంద,మద్దికేర, చిప్పగిరి మండల డెవలప్మెంట్ అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## 650 గ్రాముల గంజాయి స్వాధీనం




**తిరుపతి పెన్ పవర్ జూలై 22 :** తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నాగ మల్లేశ్వర రెడ్డి గారు మరియు AES వాసుదేవచౌదరి గార్ల ఆదేశాల మేరకు, తిరుపతి రూరల్ ఎక్సైజ్ CI నరసామాయుడు మరియు ESTF CI శ్యాంప్రసాద్ లు సంయుక్తంగా తనపల్లె ఇందిరమ్మ ఇండ్లలోని బ్లాక్ నెం. 68 (5 to 8) బిల్డింగ్ వద్ద దాడులు జరిపి, (650)గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కుట్టి సతీష్ అను వ్యక్తిని అరెస్ట్ చేసినారు. కుట్టి సతీష్ కు ఈ నెల 1వ తేదీన గంజాయిని సరఫరా చేసిన బాక్యరాజ్ అను ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ కేసులోని ఇద్దరు వ్యక్తులపై పాత కేసులు ఉన్నాయని, కుట్టి సతీష్ పై 2023 సంవత్సరం లో చంద్రగిరి పోలీస్ స్టేషన్ నందు మరియు బాక్యరాజ్ పై (15).రోజుల క్రితం తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు గంజాయి కేసులు నమోదు అయ్యాయని తెలిపినారు. దాడుల్లో SIలు స్వామినాథన్, కవిత్వరనాయుడు, హెడ్కానిస్టేబుళ్లు మంజునాథనాయుడు, రమేష్, కానిస్టేబుళ్లు వేణుగోపాల్, మునిరెడ్డి, డేవిడ్, రూప్ కుమార్‌లు పాల్గొన్నారు.

### రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో

## ఏర్పాట్లను పూర్తి చేయాలి

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్, డైరెక్టర్ ఆర్.టి.ఐ.హెచ్.**




**అనంతపురం, పెన్ పవర్ జూలై 22 :** జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందనితెలిపారు.దీనికై అవసరమైన మేరకు అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బిల్డింగ్ సెంటర్ పరిసరాలను ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏవైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు సెంటర్ లో ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులనుపరిశీలించారు. సెంటర్ లో అవసరమైన మేరకుమౌలికసదుపాయాలతో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బోర్డు సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందంతో ఎం ఎస్ ఎం ఈ సమావేశం నిర్వహణ ను జిల్లా పరిశ్రమల శాఖ, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్. డి .దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు పెన్ పవర్ జూలై 22 :** పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఉద్యాన శాఖ డిడి మధుసూదన్, అగ్రికల్చర్, ఉద్యానవన, సెరికల్చర్, మండల స్థాయి అధికారులతో మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకి తరలించిన రైతులు జాబితా సమగ్ర నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4.00 సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు. జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ద్వారా సేకరించిన మామిడికి సంబంధించి రైతుల వివరాలు మరియు వారు ప్రాసెసింగ్ యూనిట్లకు అందించిన మామిడి వివరాలను జాబితా రూపంలో తయారుచేసి మండల హార్టికల్చర్ అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో సేకరించి పంపిన రైతుల వివరాలు, తోతాపురి మామిడి తూకం, తదితర వివరాలను మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు గ్రామ స్థాయిలోని విలేజ్ అగ్రికల్చర్ హార్టికల్చర్ మరియు విలేజ్ రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని రైతుల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లిపరిశీలించి సరిచూసుకోవాలన్నారు. రైతుల బ్యాంకుల ఖాతాలకు సంబంధించి బ్యాంక్ వివరాలు, ఐఎఫ్ ఎస్ సి కోడ్ మరియు ఈ క్రాప్ పంటలను పరిశీలించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందని తెలిపారు. అటువంటి నివేదికలు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ర్యాంప్ డేటా రిచ్ కి 10 రోజుల లోపల పూర్తి చేయాలని, రొంపిచర్ల, పులిచెర్ల, బంగారుపాళ్యం, యాదమరి, సదుం, పలమనేరు మండలాల అధికారులతో సంబంధిత రైతుల వివరాలపై ఆరా తీశారు. 2.25 లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 22,435 రైతుల డేటా మండల స్థాయి బృందాలకు పంపిణీ చేయబడిందని, RSK స్థాయిలో రైతుల వివరాలను RSK ఇన్‌చార్జులు మరియు VROలు కలిసి పరిశీలించాలని, పరిశీలన అనంతరం మండల వారీగా రైతుల జాబితాను తయారు చేసి, MAO/HO/తహసీల్దార్ సంతకాలతో ధృవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ, సెరికల్చర్ జెడి పద్మావతి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్రలో సమస్యలు పరిష్కరిస్తున్న

# నేతకు ప్రజల అభినందనలు : ఇంచార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం రూరల్ పెన్ పవర్ జూలై 22 :** ధర్మవరం రూరల్ మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన ప్రముఖులు శ్రీనివాసులు, యస్. మహేష్, యస్. గోపాల్, పి. కుళ్లాయప్ప, వి. విశ్వనాథ్ మరియు వారి మిత్రబృందం బీజేపీలో చేరారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపడుతున్న అభివృద్ధి పనులతీరు నచ్చి, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రోత్సాహంతో మరియు రూరల్ బీజేపీ అధ్యక్షులు గొట్లూరు చంద్ర ఆధ్వర్యంలో నిమ్మలకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒకదాని తర్వాత ఒకటిగా నెరవేర్చుకుంటూ వస్తోంది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములయ్యే లక్ష్యంతోనే ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారు, అని అన్నారు. అలాగే, కూటమిలోని పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాములు మాత్రమేనని, కానీ ప్రతీ పార్టీ తన సిద్ధాంతాలతో ప్రజల్లోకి వెళ్లడం సహజమన్నారు. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, గత ఐదు సంవత్సరాల పాలనను ప్రస్తుతం మంత్రి చేస్తున్న అభివృద్ధితో పోల్చి బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలంటూ సవాలు విసిరారు. పేద కుటుంబాల బాలికల కోసం కస్తూరిబా పాఠశాలల్లో మంత్రి చొరవతో ఏర్పాటు చేస్తున్న సీట్లు, మెరుగైన ఆహార వసతులు ప్రజల్లో ఆశాజనకంగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో సీట్లు కూడా అమ్ముకునే పరిస్థితి ఉండేదని ఎద్దేవా చేశారు. సత్యకుమార్ ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర్నుంచి ధర్మవరం ప్రశాంతత వైపు నడుస్తోంది. కుల మత భేదాలు లేకుండా అందరికి సేవ చేసేలా కార్యాలయం పనిచేస్తోంది, అని ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఖాళీ స్థలాలు కబ్జాలకు గురయ్యాయనీ, కానీ ప్రస్తుత ఎన్డీఏ కూటమి పాలనలో ఆ స్థలాలు అభివృద్ధికి వినియోగం అవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నిరుద్యోగులకు జాబ్ మేళాలు, ధర్మవరం పట్టణాన్ని సుందరీకరణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, సీసీ రోడ్లు, ఆర్వో ప్లాంట్లు, అయ్యుర్వేదిక్ మెడికల్ కళాశాల స్థాపన, రాక్ గార్డెన్ అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు మంత్రి నాయకత్వంలో జరిగాయని చెప్పారు. ముందస్తు సమాచారంతో స్పందించే నేతగా మంత్రి పేరు తెచ్చుకున్నారని, పాదయాత్రల ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యలు పరిష్కరించడంలో తక్షణ చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత దలవాయి చలపతి గారి పాదాలకు మంత్రి నమస్కరించడం వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. చివరగా, జైళ్ళ నిర్మాణాల గురించి మాట్లాడే కేతిరెడ్డి, తాను చేసిన భూకబ్జాల ఫలితంగా త్వరలోనే జైలుకెళ్లే దశకి వచ్చారు, అంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, బిజెపి మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిజెపి నాయకులు శ్యామ్ రావు, పోతుకుంట రాజు, గుండా పుల్లయ్య, లక్ష్మీనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణలో భాగస్వాముల పాత్ర కీలకం..!





**కడప, పెన్ పవర్ జూలై 22 :** బాలల రక్షణ, వారి హక్కుల పరిరక్షణలో సంబందిత కమిటీల సభ్యుల భాగస్వామ్యం, వారి పాత్ర అత్యంత కీలకమైనవని.. ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం కాలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "బాలల రక్షణలో భాగస్వాముల పాత్ర" అనే అంశంపై.. జమ్మలమడుగు మరియు పులివెందుల రెవెన్యూ డివిజన్లలో ఉన్న తహసీల్దార్లు, ఎంపీడీఓలు, బాల సంక్షేమ పోలీసు అధికారులు, మండల విద్యాధికారులకు ఒక్కరోజు అవగాహన వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. మిషన్ వాత్సల్యా పథకంలో భాగంగా, బాలల రక్షణలో కీలకంగా వ్యవహరించే అధికారులైన తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారీలు బాల సంక్షేమ పోలీస్ అధికారులు మండల విద్యా అధికారులు పాత్రపై విశేష అవగాహన, చర్చలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా.. జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి వర్క్‌షాప్‌ను ప్రారంభించి, బాలల రక్షణలో ప్రతి విభాగం సమన్వయం అవసరమన్నారు. పిల్లలకు సంబంధించిన కేసుల్లో వీరందరి పాత్ర ఎంతో కీలకమని, JJ చట్టం - 2015, POCSO చట్టం - 2012, బాలల వివాహ నిషేధ చట్టం వంటి చట్టాల అమలులో ఈ అధికారుల బాధ్యతలు స్పష్టంగా ఉండాలని అన్నారు.

**వర్క్‌షాప్‌లో ముఖ్యాంశాలు..:**

1) పిల్లలకు మానవీయ దృక్పథంతో సేవలు అందించడం
2) బాలల వివాహాల నిరోధంలో తహసీల్దార్ల సహకారం
3) సంక్షేమ పథకాల అమలులో MPDOల పాత్ర
4) బాలలపై నేరాల విచారణలో CWPOల బాధ్యతలు
5) స్కూళ్లలో బాలల రక్షణపై MEOల పాత్ర, అవగాహన కార్యక్రమాలు తదనంతరం వర్క్ షాప్ నందు పాల్గొన్న అధికారులు అందరికీ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారినీ డి .శ్రీలక్ష్మి సర్టిఫికెట్స్ ఇవ్వడమైనది. చివరగా, అన్ని విభాగాల సమన్వయంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంరక్షణ అధికారులు, సమాజ సంక్షేమ శాఖ ప్రతినిధులు, బాలల హక్కుల పరిరక్షణలో పని చేసే స్వచ్ఛంద సంస్థలు, మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సఖి వన్ స్టాప్ సెంటర్‌ను

## సందర్శించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్



**కర్నూలు, పెన్ పవర్ జూలై 22 :** రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను మహిళా కమిషన్ చైర్ పర్సన్ సందర్శించి, అక్కడ ఉన్న బాధిత మహిళలతో మాట్లాడారు. వారి కష్టాలను తెలుసుకుని, ఓదార్చారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం మహిళా కమిషన్ చైర్ పర్సన్ మీడియా తో మాట్లాడారు. ముఖ్య మంత్రి, డిప్యూటీ సీఎం మహిళల భద్రత కు చాలా ప్రాధాన్యత ఇస్తున్నార న్నారు. ఒక ఘటన జరిగిన తర్వాత రావడం కాదు, ఘటనలు జరగకుండా నిరోధించడం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందులో భాగంగానే ఆడపిల్లలకు అవగాహనా సదస్సులు నిర్వహించి, చైతన్యం తీసుకురావడం జరుగుతోంద న్నారు. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో పర్యటించి అవగాహనా సదస్సుల్లో పాల్గొంటున్నామన్నారు. మహిళలను ఆదుకోవడంలో భాగంగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్లను నిర్వహించడం జరుగుతోందన్నారు..ఈ కేంద్రాల్లో మహిళా అధికారులు మాత్రమే ఉంటారని తెలిపారు మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా ఈ సెంటర్ ద్వారా చట్ట పరంగా సాయం చేయడంతో పాటు కొన్నిరోజులు షెల్టర్ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు.. మహిళా పోలీస్ స్టేషన్ తో సమన్వయం చేసుకుని, మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతోందన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో, ఫ్రెండ్ షిప్ పేరుతో మాయ మాటలతో టీనేజ్ అమ్మాయిలు మోసపోయి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఎలా నడుచుకోవాలి, ఏ విధంగా తమకు తాము రక్షించుకోవాలి తదితర అంశాలను అవగాహన సదస్సుల్లో వివరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.. అలాగే బాల్య వివాహాలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులను ఆదేశించామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తక్షణమే అగ్రిగోల్డు భూముల మ్యుటేషన్

**డిఆర్ఓ కే.మోహన్ కుమార్**



**చిత్తూరు పెన్ పవర్ జులై 22 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అగ్రిగోల్డుకు సంబంధించిన ఆస్తులను వెంటనే మ్యుటేషన్ చేయాలని డిఆర్ఓ కే మోహన్ కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ నందు అగ్రిగోల్డు భూములకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ వి.కోట. ఐరాల, మండలాల్లో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులు, చిత్తూరు, పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అగ్రిగోల్డు ఆస్తులు, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తిచేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాల న్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు, తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. గురువారం సాయంత్రంలోగా వ్యవసాయ భూముల మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని తాహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రిజిస్టర్, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా ఐటి ఆఫీసర్, తిరుపతి సిఐడి, ఆరో ఓ ఆఫీసర్, చిత్తూరు , పలమనేర్ మున్సిపాలిటీ కమిషనర్లు, ఐరాల, మరియు వి. కోట ఎమ్మార్వోలు మెంబర్లగా, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ పూర్తయిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి డిఎస్పి రసూల్ సాహెబ్, జిల్లా రిజిస్టర్ కార్యాలయం ప్రతినిధి కే రాంప్రసాద్, డి డి,ఐ&పిఆర్ వేలాయుధం, పలమనేర్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి, వి.కోట ఎమ్మార్వో, ఉదయ సంతోష్, డి.సెక్షన్ సూపర్డెంట్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమస్యలు తీర్చడానికె పొలం పిలుస్తుంది

**మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత**

**కావలి : పెన్ పవర్-(ఆర్సి ఇంచార్జ్) జులై 22 :** కావలి రూరల్ పరిధిలోని గౌరవరం గ్రామంలో మంగళవారం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారిని ఏ. లలిత పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీ నుండి వాసు, రైతులు పాల్గొన్నారు.

## నియోజవర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశ కల్పనే లక్ష్యం

**కుప్పం, పెన్ పవర్ జూలై 22 :** కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం కుప్పంలోని కడ కార్యాలయంలో మేగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి వికాస్ మర్మత్ లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కుప్పంలో ఇటీవల ఉపాధి కల్పనపై కేంద్రీకృతంగా చర్యలు తీసుకుంటూ, స్థానిక యువతకు అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళాలు నిర్వహించబడుతున్నా యని, ఈ చర్యలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని పోత్సహించేందుకు దోహదపడుతుం దన్నారు. ఈ జాబ్ మేళాకు జూలై 21, 2025న ముందస్తు స్క్రీనింగ్ మరియు రిజిస్ట్రేషన్ పూర్తయిందని, జూలై 22న ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని, ఈ జాబ్ మేళాలో 30కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి 500కి పైగా ఖాళీలు వివిధ అర్హతలతో ఉన్న అభ్యర్థుల కోసం అందుబాటులో




ఉన్నాయన్నారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పీజీ చదివిన వారు అర్హులని, ఉద్యోగం పొందిన వారికి రూ.14,000 నుండి రూ.60,000 వరకువేతనంఇవ్వనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్మాట్లాడుతూ... కుప్పం నియోజకవర్గంలోనియువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రథమ లక్ష్యంతో, నిరుద్యోగయువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కడ పిడి మాట్లాడుతూ... కుప్పం నియోజక వర్గం నందు 300 మంది పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మీరు చేసే ఉద్యోగం చిన్నదైన పెద్దదైన ఆత్మ ధైర్యంతో పనిచేయాలని యువతకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో APSRTC వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం గారు, డా. సురేష్ బాబు, రాజ్ కుమార్, ప్రముఖ కంపెనీ HR ప్రతినిధులు, కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# మామిడి రైతులకు కుటమి ప్రభుత్వం అండగా నిలిచింది

**తొట్టంబేడు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు**



**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జులై 22 :** మామిడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిందని శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు పత్రికాపూర్వకంగా తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జయచంద్ర నాయుడు మాట్లాడుతూ ఉమ్మడిచిత్తూరుజిల్లాలో కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నారనీ. రూ.150 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుంది తెలియజేశారు, రైతుబాంధవుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మామిడి రైతుల పక్షాన నిలబడిన రైతులకు లబ్ధి చేకూరుస్తుందని తెలియ జేశారు. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మరియు మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్లోని మామిడి రైతుల సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సిడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. మామిడి రైతులకు క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం ప మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సీఎం చంద్రబాబునాయుడుకి, మంత్రి అచ్చెన్నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గంగవరం తహసీల్దార్‌గా రేఖ బాధ్యతల స్వీకరణ



**పలమనేరు పెన్ పవర్ జులై 22 :** గంగవరం మండల తహసీల్దార్ గా రేఖ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన మాధవరాజు చిత్తూరు కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. జిల్లాలోని ఎస్.ఆర్.పురం నందు తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రేఖ డెప్యూటేషన్ పై గంగవరం మండలానికి వచ్చినట్లు తెలిసింది. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన మండల ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆమె అన్నారు. ఈసందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు ఆమెకు స్వాగతం పలికి శు భా కాంక్షలు తెలియజేశారు.

# స్వచ్ఛత విజయోత్సవ సభ

**తిరుపతి పెన్ పవర్ జూలై 22 :** తిరుపతి కచ్చపి ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన స్వచ్ఛత విజయోత్సవ సభలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్,నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
















## అగ్రిగోల్డ్ ఆస్తుల యొక్క భౌతిక ధృవీకరణ పూర్తి చేసి

# రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలి : డిఆర్ఓ ఏ.మాలోల







**అనంతపురం, పెన్ పవర్ జులై 22 :** జిల్లాలో అగ్రిగోల్డ్ ఆస్తుల యొక్క భౌతిక ధృవీకరణ పూర్తి చేసి రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలని డిఆర్ఓ ఏ.మాలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అగ్రిగోల్డ్ ఆస్తులపై సంబంధిత కమిటీ మెంబర్లతో డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ డిపాజిట్స్ కు సంబంధించిన ఆస్తుల అటాచ్మెంట్ పై జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తిచేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు, తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. సంబంధిత కమిటీ మెంబర్లతో వాట్సాప్ గ్రూప్ తయారు చేయాల న్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సంబంధిత తహసీల్దార్ లు, సబ్ రిజిస్ట్రార్లు అన్ని వివరాలను సిద్ధంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెం డెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కర్నూల్ సిఐడి ఇన్స్పెక్టర్ ప్రీతం రెడ్డి, సిఐడి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్, సిఐడి ఎస్ఐ శివకుమార్ నాయక్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసులు, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఐటీ ఆఫీసర్ రవి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, తహసిల్దార్లు సోమశేఖర్, శేషారెడ్డి, సుమతి, శ్రీనివాసులు, అగ్రిగోల్డ్ ప్రతినిధి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి

## వామపక్ష, ప్రజా సంఘాల పిలుపు




**శ్రీకాళహస్తి- పెన్ పవర్, జులై 22 :** గత ప్రభుత్వంలో చేదైన స్మార్ట్ మీటర్లు..నేడు తీపెలా అయ్యాయో కూటమి నేతలు చెప్పాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సామాన్యులకు షాక్ ఇచ్చి, అదానీకి మేలు చేకూర్చే స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం వామపక్ష, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆగస్టు 5న వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య కోరారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటూ యువగళం పాదయాత్రలో చెప్పిన లోకేష్ ఇప్పుడు నోరుమెదపకపోవడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. ట్రూ అప్ చార్జీలు అదనపు చార్జీలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతుల్లోకి వెళుతుందని హెచ్చరించారు. గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ ను కొని వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, అన్వర్ బాషా, లాల్ బాషా, కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎస్ఎం షరీఫ్, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, ఎస్డీకే నగర్ పరిరక్షణ కమిటీ సభ్యులు గోవిందయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక మంత్రికి ఘన స్వాగతం





**అమరావతి పెన్ పవర్ జూలై 22 :** గన్నవరం విమానాశ్రయంలో మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన యుఎఇ ఆర్థిక మరియు పర్యాటక మంత్రి హెచ్.ఇ. అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రికి పుష్పగుచ్ఛం అందజేసి గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘన స్వాగతం పలికారు.

## జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్

# పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ**




అనంతపురం, పెన్ పవర్ జులై 22 : జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పంచాయతీ సెక్టార్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లు, ఈఓఆర్డీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలను ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతగా చేపట్టాలని ఆదేశించారు. తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ & చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్ వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు, మన మిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్ రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సిటిజన్ ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ వేగంగా చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ 100 శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లను అన్ని చోట్ల పనిచేసేలా చూడాలని, షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సేవల గురించి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోందని, ఇందులో భాగంగా ఇంటింటి చెత్త సేకరణలో పలు మండలాల్లో 50 శాతం కన్నా ఎక్కువ నెగిటివ్ రావడం జరిగిందన్నారు. నెగటివ్ ఫీడ్బ్యాక్ ఉన్న మండలాల ఎంపీడీవోలకు, డిప్యూటీ ఎంపీడీవోలకు మెమోలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ నెగిటివ్ ఫీడ్బ్యాక్ ఉన్న మండలాల్లో సీరియస్ గా తీసుకుని ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్బ్యాక్ ను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని, సచివాలయాలలో ఇందుకు సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని, ప్రజల ఫీడ్బ్యాక్ తీసుకోవాలని, ఈ విషయమై ప్రతిరోజు పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, సిపిఓ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ హయంలోనే ముస్లిమ్ మైనారిటీల అభివృద్ధి



**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 22 :** మంగళవారం తిరుపతి పట్టణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ముస్లిమ్ మైనారిటీలు తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టిడిపి పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ శ్రీకాళహస్తి మైనారిటీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు మరియు పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం టిడిపి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముస్లిమ్స్ అభివృధి కోసం ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా టీడీపీ అధినేత అనేక కార్యక్రమాలు చేసినట్టు గుర్తు చేశారు. తాజాగా ప్రత్యేక మైనారిటీ యూనివర్సిటీ ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం గొప్ప వరం అన్నారు. హజ్ హౌస్ నిధులు మైనారిటీ సబ్సిడీ లోన్లు. ఇమాములకు మౌజన్ల కు వేతనం. అనేక సంక్షేమ పథకాలు ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోని ముస్లిమ్ మైనారిటీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.తల్లికి వందనం పథకం ద్వారా ఎక్కవ మంది ముస్లిం మైనారిటీ పిల్లలకు లబ్ధి చేకూరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షాకిర్ అలీ. ఖాదర్ భాషా. జిలాని భాష. షఫీ. అస్మత్ మస్తాన్, కరీం. ఫ్రూట్ మీర్జా. అబ్దుల్ కరీం. జహీర్. మీర్జా. నయీమ్. ముజీబ్. తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డా. కె.వేణుగోపాల్, సీఈఓ సెట్కూరు**




**కర్నూలు పెన్ పవర్ జులై 22 :** జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దేవనకొండ లో మత్తు పదార్థాల వ్యసనం-పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. దుర్మార్గుల స్వార్థం తో చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలేలా చేస్తాయని వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరల తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో వివరించారు. డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం, కాలేయం దెబ్బతింటాయి. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయి. ఇంజక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ ఐ వి వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది. కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులకు దిశ ఆప్ గురించి తెలియ చేశారు ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ గారు మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సందేహం ఉంటె వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.






## ప్రసూతి విభాగంలో మహిళలకు మంచి వైద్యం

### రాష్ట్ర మహిళ చైర్ పర్సన్ రాయపాటి శైలజ...







**కర్నూలు, పెన్ పవర్ జూలై 22 :** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు.మంచి వైద్య సౌకర్యాలు మరియి వసతులు మహిలలకు అందుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మహిళా కమిషన్ చైర్ పర్సన్ ప్రసూతి భాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న పేషంట్లతో మాట్లాడి మీకు వైద్యము వసతులు సరిగా ఉన్నాయా అని విచారించారు.వారు సక్రమంగా వైద్యం మరియు వసతులు ఉన్నాయని తెలియజేశారు.అక్కడే ఉన్న మెడికల్ పీజీ, హౌస్ సర్జన్ విద్యార్థులను కూడా విచారించారు వారు కూడా సౌకర్యాలు మాకు అనుకూలంగా ఉన్నాయని ఎటువంటి సమస్యలు లేవని తెలియజేశారు. చైర్ పర్సన్ అక్కడ ఉన్న 19 సంవత్సరాల అమ్మాయి డెలివరీ కి రావడానికి విచారించారు, త్వరగా వివాహమైనందున గర్భం ధరించినారు అని డాక్టర్ తెలిపారు. ఇంకొకరు బెడ్ పైన ఉన్న మహిళ గురించి విచారించారు ఆవిడ డెంగ్యూ వ్యాధితో కూడా బాధపడుతున్నందున వైద్యం చేస్తున్నామని డాక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు చైర్మన్ కు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం పక్కనే ఉండడం వలన తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు 40 శాతం వైద్యం కోసం జిజిహెచ్ కు వస్తారని తెలియజేశారు. పట్టణంలోని అన్ని ప్రైవేట్ వైద్యశాలలు డెలివరీ క్రిటికల్ కేసులను జిజిహెచ్ కు మాత్రమే పంపిస్తారని అందువలన ఆ సమయంలో మేము కూడా తప్పని పరిస్థితులలో సిజేరియన్ ద్వారా ప్రసవం చేయించుతామని తెలియజేశారు. ఈ విధమైన కేసులు దాదాపు 40 శాతం దాకా ఉంటాయని వివరించారు. చైర్ పర్సన్ మోటాలిటీ రేటు ఏ విధంగా ఉన్నది అని కూడా విచారించారు.అనంతరం లేబర్ రూములను సందర్శించి అక్కడున్న వారితో అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని అలాగే డాక్టర్లు పారిశుద్ధ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. ఈ పర్యటనలో డాక్టర్ వెంకటనారాయణ, డాక్టర్ శివ బాలాజీ, ఐసిడిఎస్ పిడి నిర్మల ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ

### అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం




**సీతారామపురం పెన్ పవర్‌బిజులై 22 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను సూచన ప్రకారం సీతారామపురం బస్టాండ్ సెంటర్ పరిధిలో ఇంటింటికి తిరగి ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి తెలియజేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టిడిపి తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), టిడిపి సీనియర్ నాయకుడు నెలటూరి జాషువా లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి జిల్లాలో మొట్టమొదటి స్థానంలో నిలపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అందరూ కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ బాబు, జమ్మలమడుగు ఇజ్రాయిల్, తోట మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరియాపురం చర్చికి విరాళం



**సీతారామపురం పెన్ పవర్‌బిజూలై 22 :** చిన్ననాగంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మరియా పురం గ్రామంలో ఇటీవల నిర్మించిన నూతన చర్చిని మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య(గాంధీ) 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చర్చి నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీరావు ఆదేశాల ప్రకారం సీతారామపురం మండలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మరియాపురం చర్చిని సందర్శించామన్నారు. భవిష్యత్తులో మరియాపురం చర్చికి సంబంధించి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు తోట నవీన్, కొత్త జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రసూతి విభాగంలో మహిళలకు మంచి వైద్యం











కర్నూలు, పెన్ పవర్ జూలై 22 : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి విభాగాన్ని సందర్శించారు.మంచి వైద్య సౌకర్యాలు మరియి వసతులు మహిలలకు అందుతున్నాయని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మహిళా కమిషన్ చైర్ పర్సన్ ప్రసూతి భాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న పేషంట్లతో మాట్లాడి మీకు వైద్యము వసతులు సరిగా ఉన్నాయా అని విచారించారు.వారు సక్రమంగా వైద్యం మరియు వసతులు ఉన్నాయని తెలియజేశారు.అక్కడే ఉన్న మెడికల్ పీజీ, హౌస్ సర్జన్ విద్యార్థులను కూడా విచారించారు వారు కూడా సౌకర్యాలు మాకు అనుకూలంగా ఉన్నాయని ఎటువంటి సమస్యలు లేవని తెలియజేశారు. చైర్ పర్సన్ అక్కడ ఉన్న 19 సంవత్సరాల అమ్మాయి డెలివరీ కి రావడానికి విచారించారు, త్వరగా వివాహమైనందున గర్భం ధరించినారు అని డాక్టర్ తెలిపారు. ఇంకొకరు బెడ్ పైన ఉన్న మహిళ గురించి విచారించారు ఆవిడ డెంగ్యూ వ్యాధితో కూడా బాధపడుతున్నందున వైద్యం చేస్తున్నామని డాక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు చైర్మన్ కు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం పక్కనే ఉండడం వలన తెలంగాణ రాష్ట్రం నుండి దాదాపు 40 శాతం వైద్యం కోసం జిజిహెచ్ కు వస్తారని తెలియజేశారు. పట్టణంలోని అన్ని ప్రైవేట్ వైద్యశాలలు డెలివరీ క్రిటికల్ కేసులను జిజిహెచ్ కు మాత్రమే పంపిస్తారని అందువలన ఆ సమయంలో మేము కూడా తప్పని పరిస్థితులలో సిజేరియన్ ద్వారా ప్రసవం చేయించుతామని తెలియజేశారు. ఈ విధమైన కేసులు దాదాపు 40 శాతం దాకా ఉంటాయని వివరించారు. చైర్ పర్సన్ మోటాలిటీ రేటు ఏ విధంగా ఉన్నది అని కూడా విచారించారు.అనంతరం లేబర్ రూములను సందర్శించి అక్కడున్న వారితో అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యం అందించాలని అలాగే డాక్టర్లు పారిశుద్ధ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. ఈ పర్యటనలో డాక్టర్ వెంకటనారాయణ, డాక్టర్ శివ బాలాజీ, ఐసిడిఎస్ పిడి నిర్మల ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




# పోరాడి... అధిగమించే ధైర్యం... మనకుందా?



**కడప పెన్ పవర్ జూలై 22 :** జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితుల నుండి భయపడి, వెనక్కి తగ్గుతున్నామా లేక వాటిని పోరాడి అధిగమించే ధైర్యం మనకుందా? చిక్కుకుపోవడం లేదా నిలబడి పోరాడడం అశుతోష్ రామ్ నారాయణ్ నీఖ్రా, వృత్తిపరంగా అశుతోష్ రాణా గా అందరికీ తెలుసు, అతను ఒక భారతీయ నటుడు, నిర్మాత, రచయిత, టెలివిజన్ మాధ్యమంలోని వ్యక్తి కూడా. అతను మరాఠీ, తెలుగు, కన్నడ, తమిళం, హిందీ చిత్రాలలో పనిచేశాడు.

ఈ రోజు మనం అతని చిన్ననాటి అనుభవాలలో ఒకదాన్ని పంచుకోబోతున్నాం, తల్లితో జరిగిన చిన్ననాటి ఒక సంభాషణ అతను జీవితాన్ని చూసే విధానాన్ని ఎలా మార్చి వేసిందో చూద్దాం.

**ఆయన మాటల్లోనే ... :** ఈ రోజుల్లో పరీక్షల సమయం నడుస్తోంది, పిల్లలపై 'మార్కుల' ఒత్తిడి ఎక్కువగా ఉంది. కాబట్టి నా పాఠశాల జీవితానికి సంబంధించిన అనుభవాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. నేను పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైనంత మాత్రమే చదివేవాడిని. నాకు సాధారణ విద్యపై సహజంగానే ఆసక్తిలేనందున, కళలు, క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిఉండటం వలన... పాఠశాలలకు సంబంధించిన ఈ అంకెల ఆట నాకు నిజంగా నచ్చేది కాదు. పాఠశాలవారు మాత్రం వారి స్కూలు ప్రతిష్ట గురించి కంగారు పడేవారు. విద్యార్థికి ఎంత సత్తా ఉన్నా వాళు పట్టించుకోకపోవడంతో ఓ రోజు కోపం వచ్చి నా బ్యాగ్ ని అమ్మ ముందు విసిరేసాను. నా సమస్య చదువుతో కాదని, స్కూలు లేదా 'మార్కుల' ఒత్తిడి నాపై పడేలాచేస్తున్న పాఠశాల వాతావరణంలో ఉందని అమ్మ అర్థం చేసుకుంది.

అమ్మ నా వైపు తీక్షణంగా చూసి, “సరే, నువ్వు అసలు స్కూల్ కి ఎందుకు వెళతావో చెప్పు?”

నేను, “చదువుకోవడానికి!”

అప్పుడు ఆమె, “నీకు చదువు వల్ల ఏం వస్తుంది?”

నేను, “జ్ఞానం!”

ఆమె, “సరే, అయితే చెప్పు, జ్ఞానం అంటే ఏమిటి?”

ఇది నన్ను ఆలోచింపజేసింది. మౌనంగా ఉన్న నన్ను చూసి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ, “జ్ఞానం మనకు ప్రతిఘటించడంతో పాటు, పోరాడటం కూడా నేర్పుతుంది. నువ్వు చిక్కుకుపోకుండా పోరాడటం నేర్చుకోవాలని నేను కోరుకుంటున్నాను. పోరాడటం అంటే నీకు తెలుసు కదా?”

నేను, “ఆ .. తెలుసు ఎవరినైనా తన్నడం, కొట్టడం!”

తను నవ్వుతూ నా వైపు చూసి, నా కళ్ల ద్వారా నా హృదయానికి చేరి, అక్కడి నుంచి నాతో మాట్లాడుతున్నట్లుగా, “కాదు. తన్నడం, కొట్టడానికి, ఇంకా పోరాడటానికి చాలా తేడా ఉంది, కొట్టడం అంటే, నువ్వు ఒకరిని ఓడిస్తావు లేదా ఇంకొకరు నిన్ను ఓడిస్తారు.

అయితే పోరాడటంలో మరొకరిని గెలిపించాలనే భావం ఉంటుంది, వారిని ఓడించాలనే భావన ఉండదు. మీ బలహీనతలతో పోరాడడం అంటే మీ బలహీనతలను జయించడమే. పరిస్థితులతో పోరాడడం అంటే పరిస్థితులను జయించడం, సందేహంతో పోరాడడం అంటే సందేహాన్ని జయించడం ద్వారా దానిని వదిలించుకోవడం, సంకల్పంతో పోరాడడం అంటే సంకల్పాన్ని గెలుచుకోవడం, నిరూపించుకుని దానిని నీ పక్షం చేర్చుకోవడం.

గెలవాలనే కోరిక ఒక సానుకూల భావోద్వేగం. కొట్టి, ఓడించాలనే కోరిక ఒక ప్రతికూల శక్తి. తన్నడం, కొట్టడం ద్వారా అడ్డంకులు అణచివేయబడతాయి అంతే. కానీ పోరాడటం ద్వారా, వాటిని తొలగించవచ్చు. కొట్టడం ద్వారా నీవు నీ బాధను కొంతకాలం మాత్రమే అణచివేయగలుగుతావు, కానీ పోరాడటం ద్వారా బాధను శాశ్వతంగా ఆపెయ్యవచ్చు.

జ్ఞానాన్ని భారంగా భావించి, అందులో చిక్కుకుపోవాలని నేను కోరుకోవడం లేదు, బదులుగా దాని నుండి నువ్వు ఎదగాలి. విజయం కోసం కాకుండా, నీ స్వంత ఆనందం కోసం చదవాలని నేను ఆశిస్తున్నాను. అప్పుడు పాఠశాలలో చిక్కుకోకుండా పోరాడటం నేర్చుకుంటావు. పరీక్షలలో వచ్చే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి మేం నిన్ను పాఠశాలకు పంపట్లేదు కానీ, జీవిత పరిస్థితులకు పరిష్కారాలను కనుగొనడానికి, తెలుసుకోవడానికి. విద్య అనేది భారాన్ని పెంచేది కాదు, భారాన్ని తగ్గించేది.”

ఈరోజు, ఈ తరుణంలో నిలబడి ఆలోచిస్తే మా అమ్మ ఎంత సరిగ్గా చెప్పిందా అని అనిపిస్తుంది. మన పిల్లలను పాఠశాల పరీక్షలలో అగ్రస్థానంలో ఉండాలని మనం ఒత్తిడి చేస్తాం, బహుశా అందుకే ఆ పిల్లలు, పాఠశాలలో అగ్రస్థానంలో ఉన్న తర్వాత కూడా, వారి జీవితాంతం ఓడిపోయిన భావనతో నిండిపోతారు.

చిన్న పిల్లలతో మనం పెద్ద సంభాషణలు జరపాలి, తద్వారా వారు ఎదిగిన తర్వాత చిన్న చిన్న విషయాల గురించి మాట్లాడరు. ఎందుకంటే చిన్న పిల్లల నోటి నుండి పెద్ద విషయాలు వినడం మనకు ఆనందంగా ఎలా అనిపిస్తుందో, అలాగే పెద్దల నోటి నుండి చిన్న చిన్న విషయాలు వినడం కూడా బాధాకరంగా ఉంటుంది.


పోరాటం అంటే పరిస్థితిని అంగీకరించి, దానిని అధిగమించడం!

హార్ట్ ఫుల్ నెస్ అనేది స్వీకరణకు సంబంధించినది. మన జీవితంలో, ఉద్యోగం, వ్యాపారం, ఉపాధి లేదా జీవిత భాగస్వామి కావచ్చు, ఏ పరిస్థితి, ఏ అవస్థ అయినా, ఏది వచ్చినా స్వీకరించే ఈ కళను నేర్చుకుంటే - ఈ అంగీకారం దానిని విజయవంతం చేస్తుంది.



దాజీజి
హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం
అనువాదబృందం ఆంధ్రప్రదేశ్


# పోరాడి... అధిగమించే ధైర్యం...మనకుందా?


కడప పెన్ పవర్ జూలై 22 : జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితుల నుండి భయపడి, వెనక్కి తగ్గుతున్నామా లేక వాటిని పోరాడి అధిగమించే ధైర్యం మనకుందా? చిక్కుకుపోవడం లేదా నిలబడి పోరాడడం

అశుతోష్ రామ్ నారాయణ్ నీఖ్రా, వృత్తిపరంగా అశుతోష్ రాణా గా అందరికీ తెలుసు, అతను ఒక భారతీయ నటుడు, నిర్మాత, రచయిత, టెలివిజన్ మాధ్యమంలోని వ్యక్తి కూడా. అతను మరాఠీ, తెలుగు, కన్నడ, తమిళం, హిందీ చిత్రాలలో పనిచేశాడు. ఈ రోజు మనం అతని చిన్ననాటి అనుభవాలలో ఒకదాన్ని పంచుకోబోతున్నాం, తల్లితో జరిగిన చిన్ననాటి ఒక సంభాషణ అతను జీవితాన్ని చూసే విధానాన్ని ఎలా మార్చి వేసిందో చూద్దాం.

ఆయన మాటల్లోనే ... : ఈ రోజుల్లో పరీక్షల సమయం నడుస్తోంది, పిల్లలపై 'మార్కుల' ఒత్తిడి ఎక్కువగా ఉంది. కాబట్టి నా పాఠశాల జీవితానికి సంబంధించిన అనుభవాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. నేను పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైనంత మాత్రమే చదివేవాడిని. నాకు సాధారణ విద్యపై సహజంగానే ఆసక్తిలేనందున, కళలు, క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తి కలిగిఉండటం వలన... పాఠశాలలకు సంబంధించిన ఈ అంకెల ఆట నాకు నిజంగా నచ్చేది కాదు. పాఠశాలవారు మాత్రం వారి స్కూలు ప్రతిష్ట గురించి కంగారు పడేవారు. విద్యార్థికి ఎంత సత్తా ఉన్నా వాళ్లు పట్టించుకోకపోవడంతో ఓ రోజు కోపం వచ్చి నా బ్యాగ్ ని అమ్మ ముందు విసిరేసాను. నా సమస్య చదువుతో కాదని, స్కూలు లేదా 'మార్కుల' ఒత్తిడి నాపై పడేలాచేస్తున్న పాఠశాల వాతావరణంలో ఉందని అమ్మ అర్థం చేసుకుంది. అమ్మ నా వైపు తీక్షణంగా చూసి, “సరే, నువ్వు అసలు స్కూల్ కి ఎందుకు వెళతావో చెప్పు?”

నేను, “చదువుకోవడానికి!” అప్పుడు ఆమె, “నీకు చదువు వల్ల ఏం వస్తుంది?” నేను, “జ్ఞానం!” ఆమె, “సరే, అయితే చెప్పు, జ్ఞానం అంటే ఏమిటి?” ఇది నన్ను ఆలోచింపజేసింది. మౌనంగా ఉన్న నన్ను చూసి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ, “జ్ఞానం మనకు ప్రతిఘటించడంతో పాటు, పోరాడటం కూడా నేర్పుతుంది. నువ్వు చిక్కుకుపోకుండా పోరాడటం నేర్చుకోవాలని నేను కోరుకుంటున్నాను. పోరాడటం అంటే నీకు తెలుసు కదా?” నేను, “ఆ .. తెలుసు ఎవరినైనా తన్నడం, కొట్టడం!” తను నవ్వుతూ నా వైపు చూసి, నా కళ్ల ద్వారా నా హృదయానికి చేరి, అక్కడి నుంచి నాతో మాట్లాడుతున్నట్లుగా, “కాదు. తన్నడం, కొట్టడానికి, ఇంకా పోరాడటానికి చాలా తేడా ఉంది, కొట్టడం అంటే, నువ్వు ఒకరిని ఓడిస్తావు లేదా ఇంకొకరు నిన్ను ఓడిస్తారు. అయితే పోరాడటంలో మరొకరిని గెలిపించాలనే భావం ఉంటుంది, వారిని ఓడించాలనే భావన ఉండదు. మీ బలహీనతలతో పోరాడడం అంటే మీ బలహీనతలను జయించడమే. పరిస్థితులతో పోరాడడం అంటే పరిస్థితులను జయించడం, సందేహంతో పోరాడడం అంటే సందేహాన్ని జయించడం ద్వారా దానిని వదిలించుకోవడం, సంకల్పంతో పోరాడడం అంటే సంకల్పాన్ని గెలుచుకోవడం, నిరూపించుకుని దానిని నీ పక్షం చేర్చుకోవడం.

గెలవాలనే కోరిక ఒక సానుకూల భావోద్వేగం. కొట్టి, ఓడించాలనే కోరిక ఒక ప్రతికూల శక్తి. తన్నడం, కొట్టడం ద్వారా అడ్డంకులు అణచివేయబడతాయి అంతే. కానీ పోరాడటం ద్వారా, వాటిని తొలగించవచ్చు. కొట్టడం ద్వారా నీవు నీ బాధను కొంతకాలం మాత్రమే అణచివేయగలుగుతావు, కానీ పోరాడటం ద్వారా బాధను శాశ్వతంగా ఆపెయ్యవచ్చు. జ్ఞానాన్ని భారంగా భావించి, అందులో చిక్కుకుపోవాలని నేను కోరుకోవడం లేదు, బదులుగా దాని నుండి నువ్వు ఎదగాలి. విజయం కోసం కాకుండా, నీ స్వంత ఆనందం కోసం చదవాలని నేను ఆశిస్తున్నాను. అప్పుడు పాఠశాలలో చిక్కుకోకుండా పోరాడటం నేర్చుకుంటావు. పరీక్షలలో వచ్చే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడానికి మేం నిన్ను పాఠశాలకు పంపట్లేదు కానీ, జీవిత పరిస్థితులకు పరిష్కారాలను కనుగొనడానికి, తెలుసుకోవడానికి. విద్య అనేది భారాన్ని పెంచేది కాదు, భారాన్ని తగ్గించేది.” ఈరోజు, ఈ తరుణంలో నిలబడి ఆలోచిస్తే మా అమ్మ ఎంత సరిగ్గా చెప్పిందా అని అనిపిస్తుంది. మన పిల్లలను పాఠశాల పరీక్షలలో అగ్రస్థానంలో ఉండాలని మనం ఒత్తిడి చేస్తాం, బహుశా అందుకే ఆ పిల్లలు, పాఠశాలలో అగ్రస్థానంలో ఉన్న తర్వాత కూడా, వారి జీవితాంతం ఓడిపోయిన భావనతో నిండిపోతారు. చిన్న పిల్లలతో మనం పెద్ద సంభాషణలు జరపాలి, తద్వారా వారు ఎదిగిన తర్వాత చిన్న చిన్న విషయాల గురించి మాట్లాడరు. ఎందుకంటే చిన్న పిల్లల నోటి నుండి పెద్ద విషయాలు వినడం మనకు ఆనందంగా ఎలా అనిపిస్తుందో, అలాగే పెద్దల నోటి నుండి చిన్న చిన్న విషయాలు వినడం కూడా బాధాకరంగా ఉంటుంది. పోరాటం అంటే పరిస్థితిని అంగీకరించి, దానిని అధిగమించడం! హార్ట్ ఫుల్ నెస్ అనేది స్వీకరణకు సంబంధించినది. మన జీవితంలో, ఉద్యోగం, వ్యాపారం, ఉపాధి లేదా జీవిత భాగస్వామి కావచ్చు, ఏ పరిస్థితి, ఏ అవస్థ అయినా, ఏది వచ్చినా స్వీకరించే ఈ కళను నేర్చుకుంటే - ఈ అంగీకారం దానిని విజయవంతం చేస్తుంది.

దాజీజి
హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం
అనువాదబృందం ఆంధ్రప్రదేశ్




పిడి నిర్మల ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మిగ్ 21కి భారత వైమానిక దళం గుడ్‌బై.. అరవైయేళ్లుగా విశిష్ట సేవలు..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. రష్యన్ మేడ్ మిస్ 21 ఫైటర్ ఫ్లైట్లకు వీడ్కోలు పలకనుంది. భారత గగనతలాన్ని రక్షిస్తున్న ఈ యుద్ధ విమా నాలకు సెప్టెంబర్ లో ఐఏఎఫ్ రిటైర్మెంట్ ప్రకటించింది. వీటిని స్వదేశీ పరిజ్ఞానం తో అభివృద్ధి చేసిన తేజస్ మార్క్ 1ఏడో భర్తీ చేయనున్నారు. మిగ్-21 భారతీయ వైమానిక దళంలో కీలక పాత్ర పోషించింది. 1963లో తొలిసారి ఇండియా మిగ్ 21 విమానాలను వాడటం మొదలు పెట్టింది. మిగ్-21 భారత వైమానిక దళంలో సేవలో మొట్టమొదటి సూపర్‌సోనిక్ యుద్ధ విమానం.ఆరు దశాబ్దాలకు పైగా ఈ ఫైటర్ జెట్లు తమ సా మర్థ్యాన్ని ప్రదర్శించాయి. బసివిర్ దగ్గర ప్రస్తుతం 16 మిగ్-21 విమానాలు ఉన్నాయి. MiG-21 యుద్ధ విమానాల తొలగింపు వెనుక ఉన్న అతి పెద్ద కారణాలలో ఒకటి వాటి భద్రతా రికార్డు సరిగా లేకపోవడం. నివేదికల ప్రకారం..వాటిని ప్రవేశపెట్టినప్పటి నుంచి 400 కంటే ఎక్కువ MiG-21 విమానాలు కూలిపోయాయి. ఈ ప్రమాదాలలో చాలా వరకు ఓల్డ్ టెక్నాలజీ, ఇంజిన్ ఫెయిల్యూర్స్ కారణంగా సంభవించాయి. కాగా ఇటీవలి కాలంలో ఈ విమానాలు పలు ప్రమాదాలకు కారణమయ్యాయి.

2025 చివరి వాటిక్ మిస్21 విమానాలను తొలగించి వాటి స్థానంలో లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ మార్క్ 12 విమానాలను విని యోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

## యూట్యూబ్ సంచలన నిర్ణయం.. వేలాది చైనా,రష్యా ఛానెళ్ల తొలగింపు





**హైదరాబాద్ పెన్ పవర్:** గూగుల్ సంస్థ సంచలన నిర్ణయం తీసుకుంది. ఫేక్ న్యూస్ షేర్ చేస్తున్న వివిధ దేశాలకు చెందిన 11వేల యూట్యూబ్ ఛానెళ్లను తొలగించింది. ఈ ఛానెళ్లు చైనా, రష్యాతోపాటు ఇతర దేశాలకు చెందిన దుష్ప్రచార కార్యక్రమాలు ప్రచార చేస్తున్నాయని తెలిపింది. తొలగించబడిన ఛానెళ్లలో 7వేల700కి పైగా చైనాకు చెందినవి. ఈ ఛానెళ్లు ప్రధానంగా చైనీస్, ఇంగ్లీష్ భాషలలో కంటెంట్‌ను పోస్ట్ చేశాయి. ఈ కంటెంట్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాను ప్రోత్సహించడం, అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ను ప్రశంసించడం,US విదేశాంగ విధానంపై సానుకూల వ్యాఖ్యలు చేయడం వంటివి లక్ష్యంగా కంటెంట్ ఉన్నట్లు గూగుల్ సంస్థ తెలిపింది. మరో 2,000కి పైగా యూట్యూబ్ ఛానెళ్లు రష్యాకు సంబంధించినవి కాగా ఈ ఖాతాలు అనే భాషలలో మేసేజ్ లను వ్యాప్తి చేస్తున్నాయి. రష్యాకు మద్దతు ఇస్తూ ఉక్రెయిన్, NATO , పాశ్చాత్య దేశాలను విమర్శిస్తూ కంటెంట్ షేర్ చేస్తున్నాయి. ఈ కంటెంట్‌లో కొంత భాగం రష్యన్ ప్రభుత్వ మద్దతుగల సంస్థలు ,కన్సల్టింగ్ సంస్థలతో ముడిపడి ఉందని గూగుల్ తెలిపింది.

గతంలో రష్యా ఉక్రెయిన్‌పై దండయాత్ర చేసిన తర్వాత 2022 మార్చిలో రష్యన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా సంస్థ యూట్యూబ్ ప్రధాన ఛానెళ్లను బ్లాక్ చేసింది. 2025 మేలో కూడా %=ు%కి సంబంధించిన 20 యూట్యూబ్ ఛానెళ్లు, నాలుగు ప్రకటన ఖాతాలు, ఒక బ్లాగర్ బ్లాగును గూగుల్ తొలగించింది.చైనా ,రష్యాతో పాటు, ఇరాన్, అజర్‌బైజాన్, టర్కీ, ఇజ్రాయెల్, రొమేనియా, ఘనా వంటి దేశాలకు సంబంధించిన తప్పుడు ప్రచార ఛానెళ్లను గూగుల్ తొలగించింది. ఇవి రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని షేర్ చేస్తున్నాయి. ఇజ్రాయెల్,-పాలస్తీనా సంఘర్షణ ,అంతర్గత ఎన్నికలు వంటి ప్రాంతీయ సమస్యలను ప్రస్తావించింది. అజర్‌బైజాన్‌కు చెందిన 457 ఛానెళ్లు అజర్‌బైజాన్ అనుకూల కథనాలను ప్రచారం చేస్తూ, అర్మేనియా,దేశీయ విమర్శకులను విమర్శించాయి.

**గూగుల్ చర్య:**

ఈ తొలగింపులు గూగుల్ థ్రెట్ అనాలిసిస్ గ్రూప్ (TAG) ఆధ్వర్యంలో జరిగాయి.%బూా+% ప్రపంచవ్యాప్తంగా ప్రభావ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.తొలగిస్తుంది. మొత్తంగా ఈ చర్యలు ఆన్‌లైన్‌లో దుష్ప్రచారాన్ని అరికట్టేందుకు కష్టమర్లను తప్పుదారి పట్టించకుండా చూసేందుకు ప్రజాస్వామ్య చర్చలను బలహీనపరచకుండా నిరోధించడానికి గూగుల్ ఈ చర్యలు చేపడుతోంది.

## అంబానీకి ఊహించని షాక్: ఎస్‌బీఐ 'ఫ్రాడ్' ముద్రతో కలకలం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పారిశ్రామిక రంగంలో ఒకప్పుడు వెలుగు వెలిగిన పేరు అనిల్ అంబానీ. ధీరుభాయ్ అంబానీ వారసుడిగా రిలయన్స్ గ్రూప్‌ను ముందుకు నడిపించిన ఆయన, కొన్నేళ్లుగా ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. అప్పుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీకి తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నుంచి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎస్‌బీఐ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కాం) సంస్థను, అలాగే అనిల్ అంబానీని 'ఫ్రాడ్' (మోసగాడు) గా ప్రకటించింది.ఈ విషయాన్ని 2025 జూన్ 13న కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వెల్లడించడంతో రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**రుణ వ్యవహారంలో మోసం ఆరోపణలు**

రిలయన్స్ కమ్యూనికేషన్స్ సంస్థ ఎస్‌బీఐ నుంచి రూ. 2227.64 కోట్ల రుణాన్ని పొందింది. అయితే, ఈ రుణాన్ని తిరిగి చెల్లించకపోగా, సంస్థ దివాలా నియమావళి ప్రకారం కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కు వెళ్లింది. అంతేకాకుండా, బ్యాంక్ గ్యారంటీల రూపంలో రూ. 786.52 కోట్లను కూడా ఎస్‌బీఐ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ నేపథ్యంలోనే ఎస్‌బీఐ అనిల్ అంబానీ, ఆయన సంస్థను 'ఫ్రాడ్' వర్గంలోకి చేర్చి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కి జూన్ 24న నివేదించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి కూడా జూలై 1న ఈ సమాచారాన్ని అందించింది.

**గతంలోనూ ప్రయత్నాలు.. కోర్టుల బ్రేక్**

ఎస్‌బీఐ 'ఫ్రాడ్' ప్రకటన ఇది కొత్త పరిణామం కాదు. 2021 జనవరి 5న ఎస్‌బీఐ మొదటిసారిగా సీబీఐకి ఫిర్యాదు చేయగా, ఢిల్లీ హైకోర్టు ఆ సమయంలో స్టే ఇచ్చింది. 2023 మార్చి 27న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎస్‌బీఐ తన 'ఫ్రాడ్' వర్గీకరణను తాత్కాలికంగా వెనక్కి తీసుకుంది. అయితే, 2024 జూలై 15న జారీ అయిన ఆర్‌బీఐ తాజా మార్గదర్శకాల ప్రకారం అన్ని విధానాలను పాటించి, ఎస్‌బీఐ తిరిగి అనిల్ అంబానీ, ఆర్‌కాంలను 'ఫ్రాడ్'గా వర్గీకరించింది.

**రూ.31,000 కోట్ల రుణాల దుర్వినియోగం ఆరోపణ**

బ్యాంకు వర్గాల సమాచారం ప్రకారం, ఆర్‌కాం అనుబంధ సంస్థలు రూ.31,000 కోట్లకు పైగా రుణాలను వివిధ బ్యాంకుల నుంచి తీసుకుని, వాటిని గ్రూప్‌కు చెందిన ఇతర సంస్థలకు మళ్లించాయని ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా ఆర్‌బీఐ ఫ్రాడ్ మేనేజ్‌మెంట్ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా జరిగిందని ఎస్‌బీఐ తన నిర్ణయం తీసుకుంది.

**సీబీఐకి ఫిర్యాదుకు సిద్ధం**

ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్‌బీఐ ఇప్పుడు సీబీఐకు అధికారికంగా ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతోంది. ఒకానొక కాలంలో ఆసియా అత్యంత ధనికుల్లో ఒకరిగా వెలుగొందిన అనిల్ అంబానీకి ఇది మరొక పెద్ద ఎదురుదెబ్బగా కనిపిస్తోంది.పారిశ్రామిక రంగంలో కీర్తిప్రతిష్టలను సంపాదించిన అనిల్ అంబానీకి ఈ తాజా పరిణామం తీవ్రమైన దెబ్బే అని చెప్పొచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత, నిబంధనల పాటింపు ఎంత కీలకమో ఈ సంఘటన మరోసారి రుజువు చేస్తోంది.

## బరువుతో.. లావుతో బాధపడుతున్న వాళ్లకు గుడ్‌న్యూస్ : త్వరలో మెడికల్ షాపులను ముంచెత్తనున్న ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ జనాభా కలిగిన దేశాల్లో అగ్రగామిగా ఉన్న భారతదేశంలో ఊబకాయుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతోంది. మారుతున్న ఆహారపు, జీవశైలి అవలాట్లతో అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్న భారతీయుల సంఖ్య టీనేజర్ల నుంచి ఓల్డేజర్ల వరకు పెరిగిపోయిందని ఇప్పటికే పలు అధ్యయనాల రిపోర్టులు నిర్ధారించాయి. ఈ క్రమంలోనే భారత్ ప్రపంచ వెయిట్ మ్యానేజ్మెంట్ దిగ్గజ సంస్థలు ప్రస్తుతం భారత మార్కెట్ పై తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఇండియన్ మార్కెట్ కొత్త స్థూలకాయ నిరోధక మందులకు ముఖ్యమైన మార్కెట్‌గా.. అలాగే సదరు మందుల సరసమైన జనరిక్ వెర్షన్‌ల ఉత్పత్తికి అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా మారిపోయింది. పరిశ్రమను పెరుగుతున్న ఊబకాయుల సంఖ్య దేశంలో విస్తరించేలా చేస్తోంది. దీనికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు తోడు కావటం విదేశీ సంస్థలను ఎక్కువగా భారతదేశానికి వచ్చేల్లా ప్రోత్సహిస్తోంది.

ప్రపంచ ప్రఖ్యాత ఫార్మా కంపెనీలైన నోవో నోర్డిస్క్ ఇటీవల తన విగోవీని లాంచ్ చేయగా.. దీనికి ముందు వచ్చిన ఇలి లిల్లీ ఉత్పత్తి మౌన్జారోతో పోటీపడుతోంది. ఇదే క్రమంలో దేశీయ దిగ్గజ ఫార్మా కంపెనీలైన డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, సిప్లా, బయోకాన్, లుపిన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ సొంత జనరిక్ వేరియంట్లను సిద్ధం చేసుకుంటున్నాయి. 2026 నాటికి విదేశీ సంస్థల పేటెంట్ల కాలం ముగియనున్న నేపథ్యంలో అప్పటికి తమ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ ఫార్మా దిగ్గజాలు చూస్తున్నాయి.


భారత మార్కెట్లలో ఉన్న పేషెంట్ల సంఖ్యతో పాటు పెద్ద వ్యాపార అవకాశాన్ని క్యాష్ చేసుకోవాలని ప్రపంచ ఫార్మా దిగ్గజాలు చూస్తున్నాయి. అందుకే తమ అడ్వాన్స్డ్ యాంటీ ఒబెసిటీ మందులను వేగంగా ఇక్కడి మార్కెట్లోకి లాంచ్ చేస్తున్నాయని తేలింది. మార్చి నుంచి మే అంటే మూడు నెలల కాలంలోనే మౌన్జారో మందు అమ్మకాలు దేశంలో రూ.24 కోట్ల టర్నోవర్ సాధించిందని ఫార్మా ర్యాక్ డేటా ప్రకారం వెల్లడైంది. అయితే ప్రస్తుతం ఈ అమ్మకాలు జూన్ ఒక్క నెలలోనే రెండితలై రూ.50 కోట్ల వ్యాపారాన్ని సాధించింది.

దేశంలోని మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలే టార్గెట్ గా విదేశీ ఫార్మా కంపెనీలు ముందుకు సాగుతున్నాయి. ఈ మందుల డోసేజ్ విలువ నెలకు రూ.14వేల నుంచి రూ.17వేల 500 వరకు భరించగలిగే స్థాయిలో ఉండటంతో ఫార్మా కంపెనీలకు కాసుల వర్షం కురుస్తోంది. అందుకే మౌన్జారో లాంటి మందుల కొనుగోళ్లు వేగంగా పెరుగుతున్నట్లు తేలింది. ప్రజల ఆలోచనలో మార్పులు ముందస్తు రోగాలను నిరోధించేందుకు ప్రాధాన్యతలు యాంటీ ఒబెసిటీ మందుల అమ్మకాలను వేగంగా పెంచేస్తున్నాయి.

త్వరలోనే వెయిట్ మేనేజ్మెంట్ ఔషదాల పేటెంట్స్ కాలం ముగియటానికి దగ్గరపడిన వేళ వీటి జనరిక్ వేరియంట్లు భారత మార్కెట్లో సునామీలా లాంచ్ అవ్వటానికి మరో పక్క రెడీ అవుతున్నాయి. ఇదే జరిగితే బరువు తగ్గించే మందులతో పాటు డయాబెటిక్ మందులు సరసమైన ధరలకు భారతీయులకు అందుబాటులోకి వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## విడాకుల కేసుపై సుప్రీంకోర్టులో ఆసక్తికర వాదనలు: నెలకు రూ.కోటిపై అవాక్కు..చివరికి తీర్పు ఎలా వచ్చిందంటే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** సమాజం ఎలా ఉందో కళ్లకు కనిపిస్తూనే ఉంది..భర్తను చంపే భార్యలు..భార్యలను చంపే భర్తలు..వీటితోపాటు విడాకుల కేసులు. 2025, జూలై 22న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్?పై విడాకుల కేసు విచారణ జరిగింది. ఈ కేసు విచారణ సందర్భంగా..చీఫ్ జస్టిస్ గవాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు..కొన్ని ప్రశ్నలను కూడా సంధించారు. మహిళ కోరుకున్న డిమాండ్లు విని కొంచెం అవాక్కయ్యిన జడ్జిగారు..బాధిత భార్యపై..అదే విధంగా విడాకులు కోరుతున్న భర్తపైనా సంధించిన ప్రశ్నలు ఆసక్తికరంగా ఉన్నాయి.



ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్: జీవనభృతి కోసం మీ డిమాండ్ ఏమిటి?

మహిళ: ముంబైలో ఒక ఇల్లు కావాలి. అంతేకాకుండా నా మెయింటెనెన్స్ కోసం.. రూ.12 కోట్లు ఇవ్వాలి.

%జజీ×% గవాయ్: (ఆశ్చర్యంగా) ఆ ఇల్లు కల్పతరులో ఉంది. అది మంచి బిల్డర్లలో ఒకరు. మీరు ఐటీ నిపుణురాలు, ఎంబీఏ కూడా చేశారు. మీకు మంచి డిమాండ్ ఉంది. బెంగళూరు, హైదరాబాద్‌లలో ఎందుకు ఉద్యోగం చేయకూడదు? మీ వివాహం జరిగి కేవలం 18 నెలలే అయింది. ఇప్పుడు మీకు %దీవీఔ% కూడా కావాలా? 18 నెలల వివాహం కోసం మీరు నెలకు ఒక కోటి రూపాయల భృతి కోరుకుంటున్నారా?

లేడీ: అతను చాలా ధనవంతుడు. నాకు స్కిజోఫ్రెనిక్ అనిపించుకుని విడాకులు తీసుకోవాలనుకుంటున్నాడు.

సీనియర్ అడ్వైజర్ మాధవి దివాన్: (భర్త తరపున నిలబడి) ఆమె కూడా పని చేయాలి. ప్రతిదీ ఇలా డిమాండ్ చేయకూడదు.

లేడీ: నేను స్కిజోఫ్రెనిక్‌గా కనిపిస్తున్నానా మై లార్డ్స్!

%జజీ×% గవాయ్: ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయండి. కానీ మీరు అతని తండ్రి ఆస్తులను కూడా క్లెయిమ్ చేయలేరని అర్థం చేసుకోండి.

లేడీ: నా భర్త నా న్యాయవాదిని ప్రభావితం చేశాడు.

సీజేఐ: ఎవరిని ప్రభావితం చేశాడు?? మీరు ఆ ఫ్లాట్‌తో సంతృప్తి చెందండి లేదా 4 కోట్లు తీసుకొని మంచి ఉద్యోగం చూసుకోండి.

సీజేఐ: మేం దానిని కూడా రద్దు చేస్తాం. కానీ జీవితాన్ని మీరు కూడా నిలబెట్టుకోవాలి.ఇలా చాలా ఆసక్తికరంగా సాగింది సుప్రీంకోర్టులో విచారణ.

పిటిషనర్ అయిన మహిళ డిమాండ్లను విని అవాక్కయిన చీఫ్ జస్టిస్.. చివరికి ఆమె కోరికలకు కళ్లెం వేస్తూ..భర్త ఇచ్చే భరణంతోపాటు తన పోషణకు తాను కూడా పనిచేయాలని ఆ మహిళను ఆదేశించారు.

## భారత ఆర్థిక వ్యవస్థను తొక్కేస్తాడంట వీడు.. : అమెరికా సెనేటర్ బలుపు మాటలు చూడండి..!




**హైదరాబాద్ పెన్ పవర్:** గడచిన కొన్ని వారాలుగా రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా ఆంక్షలు ఉంటాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే యూఎస్ సెనెటర్ లిండ్సీ గ్రాహమ్ నోరు పారేసుకున్నారు. రష్యా నుంచి తక్కువ ధరకు క్రూడ్ ఆయిల్ కొంటున్న చైనా, ఇండియా, బ్రెజిల్ తో పాటు బ్రిక్స్ దేశాలకు హెచ్చరిక జారీ చేశారు. రష్యన్ ఆయిల్ కొనటం కొనసాగిస్తున్న దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధిస్తామని అన్నారు.ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడిన గ్రాహమ్ ఆయిల్ కొనటం ఆపకపోతే 500 శాతం వరకు భారీ సుంకాలను విధిస్తామని.. ఆయిల్ కొనే దేశాల ఆర్థిక వ్యవస్థలను తొక్కేస్తామంటూ రెచ్చిపోయారు. రష్యా నుంచి కొనుగోళ్లను నిలిపివేయటం ద్వారా ఆర్థికంగా దానిని బలహీన పరిచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి అంతం పలకాలని అమెరికా భావిస్తున్నట్లు ఆయన మాటల్లో వెల్లడైంది. ఆయిల్ కొంటున్న దేశాలు లాభపడటాన్ని బ్లడ్ మనీ అంటూ కామెంట్ చేశారు గ్రాహమ్.రష్యాతో వ్యాపారం చేస్తూ ఆ దేశానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న దేశాలపై అమెరికా ప్రస్తుతం సీరియస్ గా ఉన్న తరుణంలో ఈ కామెంట్స్ అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. రష్యాను ఆర్థికంగా బలహీన పరిచి ఏకాకిగా మార్చటం ద్వారా యుద్ధాన్ని ఆపాలన్నదే యూఎస్ ప్లాన్. రానున్న 50 రోజుల్లో శాంతి చర్చలకు పుతిన్ రాకపోతే రష్యా నుంచి ఆయిల్ అండ్ గ్యాస్ కొంటున్న దేశాలపై సెకండరీ సుంకాలు 100 శాతం విధించనున్నట్లు ట్రంప్ గతవారం చెప్పారు. పగలు తనతో ప్రశాంతంగా చర్చలు జరిపి రాత్రికి ఉక్రెయిన్ పై మిసైళ్ల వర్షం కురిపించటంపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుంకాల ప్రాథమిక ఉద్దేశం రష్యాను చర్చలకు రప్పించటమేనని ట్రంప్ చెప్పారు. గతంలోని అమెరికా నేతలను ఫూల్స్ చేసినట్లు పుతిన్ తనను ఏమార్చలేడని ట్రంప్ అన్నారు.

## తగ్గేదేలే అంటున్న రోజా.. పవన్ పై షాకింగ్ కామెంట్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:** అనుచిత, అభ్యంతరక వ్యాఖ్యలను సహించేది లేదని కూటమి ప్రభుత్వం హెచ్చరిస్తున్నా, వైసీపీ, టీడీపీ నేతలు తగ్గేదేలే అంటున్నారు. పోటాపోటీగా దూషణలకు దిగుతూ రాజకీయంగా రచ్చ చేస్తున్నారు. తాజాగా నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజాపై సిట్టింగు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తీవ్ర విమర్శలు చేశారు. దీనిపై కన్నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి రోజా ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆమెకు కౌంటరుగా టీడీపీ కూటమి నేతలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రోజా చేసిన వ్యాఖ్యల వీడియోను బయటపెట్టారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కూటమి నేతలను లక్ష్యంగా చేసుకుని రోజా చేస్తున్న వ్యాఖ్యలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన రోజా కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని చెబుతున్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే పారిపోతారని హెచ్చరించడంతోపాటు డిప్యూటీ సీఎం పవన్ పై రోజా ఘాటు వ్యాఖ్యలు చేయడంతో ఈ వివాదం కొత్తమలుపు తీసుకుంది. "ఈ ఎమ్మెల్యేలు గాల్లో గెలిచిన గాలి.."

అంటూ రోజా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని విమర్శిస్తున్నారు. ఒక్కరు కూడా ప్రజల వద్దకు వెళ్లి ఏం కష్టమో అడగరని ఆక్షేపించారు. రేపు వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నాయకులు హైదరాబాదుకు కాదు అమెరికాకు పారిపోతారని రోజా హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీకెండ్ నాయకులు అంటూ రోజా కామెంట్ చేశారు.ప్రజలకు రేషన్ పంపిణీ చేసే వాహనాలకు డబ్బులు లేవని చెబుతూ, వీళ్లు మాత్రం హెలికాప్టర్, విమానాల్లో తిరుగుతున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులను ఇబ్బంది పెడితే వందకు వంద చెల్లిస్తామని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక పవన్ కల్యాణ్ కు పిచ్చి బాగా ముదిరిందని.. ఎక్కడికి వెళితే

అక్కడ పుట్టానంటాడని రోజా ఎద్దేవా చేశారు. చివరకు సుబ్రహ్మణ్యస్వామి అభిమానిని అంటూ చెప్పుకోవడంపైనా రోజా విమర్శలు గుప్పించారు. తనపై ఎమ్మెల్యే చేసిన విమర్శలతో కంటపడిన రోజా.. ఇతర నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడవచ్చా? అంటూ జనసేన నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక రోజా వ్యవహారశైలిపై స్పందించిన శాప్ చైర్మన్ రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ రోజాకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని హెచ్చరించారు. మరో పది రోజుల్లో ఆమె అరెస్టు ఖాయమంటూ రవినాయుడు వ్యాఖ్యానించారు.



ఆరెంజ్ చీరలో అదితి గౌతమ్ సొగసైన లుక్: 'ఇక్ ములాఖత్ మే' మూమెంట్

# తొలిప్రేమ మ్యాజిక్ మళ్లీ రిపీట్



సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు మెగా హీరో వరుణ్ తేజ్. అలాగే ప్రయోగాలు చేయడంలో కూడా ముందుంటాడు అని ఇదివరకు క్లారిటీ ఇచ్చాడు. ఇక ఈ మెగా హీరో తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌పైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. విభిన్న కథాంశాలపై దృష్టి పెట్టిన వరుణ్, ఇప్పుడు ఓ ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు.మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న %ు%15 అనే ఈ సినిమా, ఇండియన్-కొరియన్ బ్యాక్ డ్రాప్ హారర్ కామెడీగా తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇండియన్ సినిమాలో ఎప్పుడూ చూడని విభిన్న కోణంలో కథను చూపించబోతున్నారనే ఆసక్తి సినిమాపై ఏర్పడింది. ఇదే విషయాన్ని టెక్నికల్ టీమ్ బలంగా నమ్ముతోంది.తాజాగా ఈ సినిమా మ్యూజిక్ పనులు వేగంగా సాగుతున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ థమన్, హీరో వరుణ్ తేజ్, డైరెక్టర్ గాంధీ కలిసి మ్యూజిక్ సెషన్స్ లో పాల్గొంటున్నారు. ఇది వరుణ్ తేజ్ థమన్ కాంబినేషన్‌కు రెండో సినిమా. ఇంతకుముందు వీరి కలయికలో వచ్చిన 'తొలిప్రేమ' మ్యూజికల్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు %ు%15కు కూడా థమన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఇప్పటికే రెండు పాటలు షూట్ చేయగా, ఆ పాటలు సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలవబోతున్నాయని చిత్ర బృందం తెలిపింది. మ్యూజిక్ తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. పాటల విజువల్స్ కొత్తగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక నేపథ్య సంగీతం విషయంలో కూడా థమన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టుతున్నారట.

వరుణ్ తేజ్ పాత్ర ఈ చిత్రంలో చాలా స్పెషల్‌గా ఉండబోతోందని సమాచారం. భిన్నమైన గెటప్, కొత్తగా డిజైన్ చేసిన క్యారెక్టర్‌తో ప్రేక్షకులను మెప్పించనున్నాడట. ఎమోషన్, కామెడీ, హారర్.. అన్ని అంశాలను బ్యాలెన్స్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమా ఒక పూర్తి స్థాయి ఎంటర్టైనర్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలో ఫస్ట్ లుక్, టైటిల్‌ను రిలీజ్ చేయబోతున్నారు.



కృతి సనన్ నెయిల్స్ చిక్ రెడ్ పవర్ లుక్

## నేడు ఇండియా, ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్.. ఊహించని విధంగా ఓల్డ్ ట్రాఫర్డ్ పిచ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్ వేదికగా బుధవారం (జూలై 23) ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య నాలుగో టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా గెలవడం అత్యంత కీలకం. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 1-2తో వెనకబడిన గిల్ సేన ఈ టెస్టులో ఓడిపోతే సిరీస్ కోల్పోతుంది. దీంతో ఎలాగైనా ఈ మ్యాచ్ లో గెలిచేందుకు తీవ్ర కసరత్తులు చేస్తుంది. మరో వైపు ఇప్పటికే 2 టెస్టులు గెలిచిన ఇంగ్లాండ్ ఈ మాంచెస్టర్ టెస్టులోనూ గెలిచి చివరి టెస్ట్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మ్యాచ్ జరగబోయే ఓల్డ్ ట్రాఫర్డ్ పిచ్ ఎలా ఉంటుందో ఇప్పుడు చూద్దాం..

మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ పిచ్ సహజంగానే పేస్ తో పాటు బౌన్స్‌ను అనుకూలిస్తుంది. ఓల్డ్ ట్రాఫోర్డ్ పిచ్ ఎడ్జ్‌బాస్టన్ మాదిరిగానే కనిపిస్తుంది. పిచ్‌పై ఎక్కువగా గడ్డి ఉంది. ఇండియా, ఇంగ్లాండ్ సిరీస్‌లోని మొదటి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో చూసినట్లుగా, మ్యాచ్ ప్రారంభానికి ముందు పిచ్ పై చాలా గడ్డి ఉంటుంది. టెస్ట్ సమయంలో వర్షం పడే అవకాశం ఉన్నందున, పరిస్థితులు ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఇటీవలి కాలంలో పిచ్ ఉపరితలం నెమ్మదిగా మారింది. అందువల్ల స్పిన్నర్లు ఈ మ్యాచ్ లో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. మాంచెస్టర్‌లో ఇరు జట్లు ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగవచ్చు. ఈ మ్యాచ్ లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తుంది. బ్యాటింగ్ లో టీమిండియా ఒక్క మార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. నితీష్ రెడ్డి స్థానంలో వికెట్ కీపర్ ధృవ్ జురెల్ జట్టులోకి రావడం దాదాపుగా ఖాయమైంది. బౌలింగ్ లో గాయపడిన ఆకాష్ దీప్ స్థానంలో కొత్త కుర్రాడు అన్షుల్ కంబోజ్ వచ్చే అవకాశం ఉంది. సుందర్ స్థానంలో స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఆతిథ్య ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో ఒక మార్పుతో బరిలోకి దిగుతుంది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ లియామ్ డాసన్‌ను ఇంగ్లాండ్ తుది జట్టులో చోటు కల్పించింది.

## ఒలింపిక్ గోల్డ్ మెడల్ విన్నర్స్‌కు రూ.7 కోట్లు.. గ్రూప్ A ఉద్యోగాలు: ఢిల్లీ గవర్నమెంట్





**హైదరాబాద్ పెన్ పవర్:** లాస్ ఏంజిల్స్‌లో 2028 లో జరగబోయే ఒలింపిక్స్ క్రీడల్లో విజయం సాధించిన వారికి ఢిల్లీ గవర్నమెంట్ మూడు సంవత్సరాల ముందుగానే నజరానా ప్రకటించింది. ఢిల్లీ ఒలింపిక్ క్రీడల విజేతలకు నగదు బహుమతిని భారీగా పెంచడం విశేషం. ముఖ్యమంత్రి ఖేల్ ప్రోత్సాహన్ యోజన కింద ఢిల్లీ ప్రభుత్వం మంగళవారం (జూలై 22) జరిగిన క్యాబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ తరపున ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన విజేతకు రూ.7 కోట్లు నజరానాను ప్రకటించారు. అంతేకాదు బంగారు పతకం సాధించిన అథ్లెట్లకు గ్రూప్ A ఉద్యోగాలు లభించనున్నాయి.

సిల్వర్ మెడల్ విజేతలకు రూ. 5 కోట్లు.. కాంస్య పతక విజేతలకు రూ. 3 కోట్లు అందజేయబడతాయి. సిల్వర్, కాంస్య విభాగాల్లో విజయం సాధించిన వారికి గ్రూప్ B ఉద్యోగాలు లభిస్తాయి. గతంలో ఒలింపిక్, పారాలింపిక్ పతక విజేతలకు గోల్డ్ మెడల్ విజేతకు రూ. 3 కోట్లు, సిల్వర్ మెడల్ విజేతకు రూ.2 కోట్లు, కాంస్య పతక విజేతలకు రూ. 1 కోటి చొప్పున బహుమతి ఇచ్చేవారు. గత ఏడాది 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ తరపున 16 క్రీడాంశాల్లో 117 మంది పోటీపడగా.. కనీసం 10 నుంచి 15 పతకాలైనా వస్తాయని అభిమానులు ఆశించారు. కానీ, అభిమానుల ఆశలు ఫలించలేదు. ఊరించి ఊరించి చివరికి ఆరు పతకాలతో సరిపెట్టుకుంది మన దేశం. ఇందులో ఐదు కాంస్యాలు, ఒక రజత పతకం ఉన్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు మొత్తం ఆరు పతకాలు సాధించగా, అందులో మూడు షూటింగ్‌లో వచ్చినవే. అయితే, అత్యుత్తమ మెడల్ రజతం.. పురుషుల జావెలిన్ విభాగంలో వచ్చింది. 40 స్వర్ణాలతో చైనా, అమెరికా దేశాలు సమంగా ఉన్నప్పటికీ, ఎక్కువ రజత పతకాల ఆధారంగా అమెరికన్లు టాప్‌లో నిలిచారు. ఈసారి విశ్వక్రీడల్లో వందకు పైగా ఒలింపిక్ పతకాలు సాధించిన ఏకైక దేశం.. అమెరికా(40 గోల్డ్ం 44 సిల్వర్ం 42 బ్రాంజ్= 126 పతకాలు) మాత్రమే. ఈ ఒలింపిక్స్ క్రీడల్లో 91 పతకాలతో డ్రాగన్ దేశం చైనా(40 గోల్డ్) రెండో స్థానంలో ఉండగా.. జపాన్(20 గోల్డ్), ఆస్ట్రేలియా(18 గోల్డ్) మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. ఈ పతకాల పట్టికలో భారత్ 71వ స్థానంలో నిలిచింది.

## కోహ్లీ, రోహిత్ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడలేరు.. కారణమిదే: హర్భజన్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20, టెస్ట్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ గెలిచాక ఇద్దరూ పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పగా.. ఇటీవలే టెస్ట్ ఫార్మాట్ కు వీడ్కోలు తెలిపి షాక్ కు గురి చేశారు. దీంతో ఈ ఇద్దరు దిగ్గజాలు లేకుండానే భారత్ టీ20, టెస్ట్ క్రికెట్ ఆడనుంది. అయితే వన్డే క్రికెట్ లో మాత్రం మరో రెండేళ్లు కొనసాగనున్నారు. దీనికి కారణం లేకపోలేదు.

సౌతాఫ్రికా వేదికగా 2027లో వన్డే వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి తాము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే రోకో జోడీ హింట్ కూడా ఇచ్చారు. ఫ్యాన్స్ కు కూడా ఈ విషయం ఊరట కలిగించేదే. విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ రెండు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో వీరిద్దరూ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడటం కష్టమని టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు."నిజానికి 2027 వన్డే వరల్డ్ కప్ చాలా దూరంలో ఉంది. రోహిత్, కోహ్లీ వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నారు. వారు ఇతర ఫార్మాట్లలో ఆడటం లేదు. మీకు ఎంత నిబద్ధత ఉన్నా.. మీరు ఎంత గొప్పవారైనా ఒక ఫార్మాట్ ఆడి రెండేళ్లు వన్డే క్రికెట్ కొనసాగించడం చాలా కష్టం అవుతుంది. మీరు కంటిన్యూగా క్రికెట్ ఆడకపోతే ఆట ముందుకు కదులుతుంది. కానీ మీరు వెనుకబడిపోతారు". అని హర్భజన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నారు.ఈ సందర్భంగా ధోనీని ఉదాహరణంగా చూపించాడు. " ఐపీఎల్‌లో ఎంఎస్ ధోని ఆటను చూడండి. గత మూడు సీజన్ లలో అతని ప్రదర్శన చూస్తే అతని నిలకడ లోపించింది. ఆరు సంవత్సరాల క్రితం ఇండియా తరపున ఆడేటప్పుడు నిలకడగా ఆడిన ధోనీకి.. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఐపీఎల్ లో ధోనీకి మధ్య తేడా మీకు కనిపిస్తుంది" అని హర్భజన్ అన్నారు.

కొన్ని నెలల క్రితం భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సైతం 2027 వన్డే ప్రపంచ కప్‌కు భారత జట్టులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఉండరని తన అభిప్రాయాన్ని తెలిపాడు. ఇండియా టుడేతో మాట్లాడుతూ.. 50 ఓవర్ల ఫార్మాట్‌లో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ, మరో రెండేళ్లు వారు క్రికెట్ లో కొనసాగడం అవకాశం లేదని తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com